వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 23, జూలై 2025 | 16 పేజీలు

## నేడు వామపక్ష విద్యార్థి సంఘాల బంద్..



2లో

హన్మకొండ బ్యూరో.ప్రభాత వార్త : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు జూనియర్ కళాశాలలు కు బంధు నిర్వహించనున్నారు. బందులో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ పిడిఎస్‌యు, ఏఐడిఎస్ఓ, ఏఐఎఫ్ డిసి, ఏఐపిఎస్సి సంఘా లు పాల్గొన్న ఉన్నాయి. వామపక్ష విద్యా సంఘాల డిమాండ్స్ ఈ క్రింది విధంగా ఉన్నాయి. విద్యాశాఖ మంత్రిని నియమించాలి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజు నియం త్రణ చట్టం తీసుకురావాలి.



## రైతులను ఇబ్బంది పెడితే
# కఠిన చర్యలు తప్పవు

- దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి
- ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలు పరిష్కరించాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్య రాకూడదు
- లబ్దిదారులకు దగ్గరలోని ఉచిత ఇసుక ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో..

తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నాడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త




2 లో..

## పంటలకు నానో యూరియా వినియోగంపై రైతులకు
# అవగాహన కల్పించాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : పంటలకు నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం నానో యూరియా వినియోగం, ఎరువులు సక్రమ సరఫరాపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార సంఘాల సీఈఓలు, ఇన్పుట్ డీలర్లు తో ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరైతుల భద్రత, శాస్త్రీయ పద్ధతుల్లో సాగుకు ప్రోత్సాహం కల్పించే క్రమంలో నానో యూరియా వినియోగం పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులతో పాటు సహకార సంఘాల సీఈఓలను ఆదేశించారు.

## నిబంధనలకు పాతర..?

### పాలక మండలికి అధికారులకు చేతివాటం ఎంత..?




## మార్కెట్ ఆదాయానికి గండి కొడుతున్న ట్రేడర్స్

- గుట్టుచప్పుడు కాకుండా మార్కెట్ పాలకమండలి సమావేశం
- జెడిఎం,డిడిఎంలు వచ్చినా సమాచారం ఇవ్వని అధికారులు
- పక్కదారి పడుతున్న మార్కెట్ ఆదాయం
- తూతూ మంత్రంగా పాలకమండలి సమావేశం

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ ఆదాయానికి ట్రేడర్స్ భారీగా గండికొడుతున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారు విక్రయించుకున్న పంటకు సంబందించిన నగదును మార్కెట్‌కు చెందిన షెట్టర్స్‌లో ట్రేడర్స్ అందించాల్సి ఉంటుంది కాని దీనికి విరుద్ధంగా ట్రేడర్స్ తమకు కేటాయించిన గదులను ఇతరుల షాపులకు కిరాయిలకు ఇచ్చుకొని వారు తమ సొంత మిల్లుల్లో రైతులకు నగదును ఇస్తున్నారు.

2 లో..

## రైతులను ఇబ్బంది పెడితే
# కఠిన చర్యలు తప్పవు

దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి

ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలు పరిష్కరించాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్య రాకూడదు

లబ్ధిదారులకు దగ్గరలోని ఉచిత ఇసుక ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త జూలై 22 :**

భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా వీలైనన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవ డానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జీపీవోలకు, జెఎన్‌టియు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకొని పకడ్బందీగాపరీక్ష నిర్వహించాలన్నారు. ఇంటి నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదు పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమ్మెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏ సమస్య రాకుండా చూడాలని అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందే విధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదు చేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, సి. పి, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్1, ఎల్2, ఎల్ 3 జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నాకూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను ముందుగానే గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. 2 బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలన్నారు. ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించు కోవాలని మంత్రులు స్పష్టం చేశారు.

### సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా...

గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల కనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి...

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాచ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, డీఎంహెచ్వో అప్పయ్య, డీఈఓ వాసంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పంటలకు నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** పంటలకు నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం నానో యూరియా వినియోగం, ఎరువులు సక్రమ సరఫరాపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార సంఘాల సీఈఓలు, ఇన్పుట్ డీలర్లు తో ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరైతుల భద్రత, శాస్త్రీయ పద్ధతుల్లో సాగుకు ప్రోత్సాహం కల్పించే క్రమంలో నానో యూరియా వినియోగం పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులతో పాటు సహకార సంఘాల సీఈఓలను ఆదేశించారు. నానో యూరియా వాడకం వల్ల మొక్కల పెరుగుదల బాగా ఉంటుందని, కావాల్సిన పోషకాలు అందడంతో పాటు శక్తి పర్యావరణహితమైనదని తెలిపారు. రైతులు దానివల్ల వ్యయాన్ని తగ్గించుకొని అధిక దిగుబడి సాధించగలరని వివరించారు. ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు, ఉద్యాన, సహకార సంఘాల సీఈవోలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫీల్డ్ డెమో, గ్రామ సభల ద్వారా నానో యూరియా ప్రయోజనాలు రైతులకు తెలియజేయాలని సూచించారు. పురాతన విధానాలను మరిచి శాస్త్రీయ పద్ధతులను అవలంబించడమే రైతులకు మేలు చేస్తుందని, అందుకే ప్రతి రైతుకు ఈ సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డీలర్లు ప్రతి రోజు ఎరువులు నిల్వలు స్టాకు బోర్డులో వ్రాయాలని తెలిపారు.యూరియా వ్యవసాయానికి కాకుండా ఇతర పనులకు మళ్లిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రైతులను. ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని సమృద్ధిగా నిల్వలు ఉన్నాయని రైతులు అపోహపడొద్దని తెలిపారు.యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వినియోగించినా, కృత్రిమ కొరత సృష్టించినా, నిల్వలలో తేడా వచ్చినా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులపై రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 8977741771 లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము నంబర్ 7893098307 నంబరు కు కాల్ చేసి రైతులు సమాచారం ఇవ్వాలని సూచించారు. రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం ఎరువులు, విత్తన దుకాణాలు తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో 371 ప్రయివేటు డీలర్ దుకాణాలు, 10 సహకార సంఘాల ఎరువుల దుకాణాలు ఉన్నాయని సహకార, వ్యవసాయ అధికారులు తనిఖీలు చేస్తూ ప్రతి రోజు స్టాకు నిల్వలు ఈ పాస్ లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 3120 ఎకరాల్లో వరి, 90 వేలకుపైగా ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని, ఆయా పంటలకు ఆగస్టు మాసం వరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరుల దుకాణం యజమానులు దుకాణం ముందు తప్పనిసరిగా ఎరువుల నిల్వలపై బోర్డులను ఏర్పాటు చేయాలని ,అందరికీ తెలిసే విధంగా ఎరువుల వివరాలు ప్రదర్శించాలని, ఏరోజుకారోజు ఎరువుల స్టాక్ వివరాలను అబోర్డుపై నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా ఎరువుల విషయంలో అక్రమాలకు పాటుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పీ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారి బాబు, సహకార అధికారి వాలియా నాయక్, మహాదేవ పూర్ వ్యవసాయ శాఖ ఏడి శ్రీవ్యాల్, కోరమండల్ జిఎం సర్జన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ ఆదాయానికి
# గండి కొడుతున్న ట్రేడర్స్

–పాలకమండలికి అధికారులకు చేతివాటా ఎంత..?

–గుట్టుచప్పుడు కాకుండా మార్కెట్ పాలకమండలి సమావేశం

–జెడిఎం,డిడిఎంలు వచ్చినా సమాచారం ఇవ్వని అధికారులు

–పక్కదారి పడుతున్న మార్కెట్ ఆదాయం

–తూతూ మంత్రంగా పాలకమండలి సమావేశం

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ ఆదాయానికి ట్రేడర్స్ భారీగా గండికొడుతున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారు విక్రయించుకున్న పంటకు సంబందించిన నగదును మార్కెట్‌కు చెందిన షెట్టర్స్‌లో ట్రేడర్స్ అందించాల్సి ఉంటుంది కాని దీనికి విరుద్ధంగా ట్రేడర్స్ తమకు కేటాయించిన గదులను ఇతరుల షాపులకు కిరాయిలకు ఇచ్చుకొని వారు తమ సొంత మిల్లుల్లో రైతులకు నగదును ఇస్తున్నారు. దీంతో రైతులు మార్కెట్‌కు పంటను తీసుకొచ్చి విక్రయించుకోవడం ఒక ఎత్తు అయిన పంట నగదును తీసుకోవడం పెద్ద సమస్యగా మారుతుందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంపై రైతులు పలుమార్లు మార్కెట్ పాలకమండలికి పిర్యాదు చేసినా ఫలితం శూన్యం. దీంతో మార్కెట్ అధికారులకు, పాలకమండలికి మద్య భారీమొత్తంలో చేతివాటం చూపిస్తున్నారని, ట్రేడర్స్ పెద్దమొత్తంలో ముట్టచెబుతున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. మార్కెట్ నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రతి మూడు నెలలకు ఒకసారి పాలకమండలి సమావేశం నిర్వహిస్తున్నారు. ఇప్పటికి రెండుసార్లు సమావేశాలు నిర్వహించి మార్కెట్‌కు వచ్చే లావాదేవిలును పత్రిక సమావేశాల ద్వారా ప్రజలకు వివరించారు. అయితే దీనికి భిన్నంగా మూడవసారి ఈ నెల 22న మార్కెట్‌లో నిర్వహించిన పాలకమండలి సమావేశానికి జెడియం, డిడిఎం, డిఎంవోలు వచ్చినా కనీసం పత్రికా విలేఖరులకు కూడా సమాచారం ఇవ్వకుండా సమావేశం నిర్వహించడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రతిసారి పై అధికారులు వచ్చిన సమయంలో మార్కెట్ అభివృద్ధి కొరకు మార్కెట్ మొత్తం కలియతిరిగి అభివృద్ధి చేస్తామని వాగ్ధానాలు చేసి వెళ్లడమే గాని అభివృద్ధిలో మాత్రం శూన్యం. అసలు పైనుండి వచ్చే అధికారులు ఎందుకు వస్తున్నారు ఎందుకు వెళ్తున్నారని మార్కెట్ అభివృద్ధిని కనీసం పట్టించుకోవడం లేదని, కనీస మౌళిక సదుపాయాలు కూడా లేవని రైతులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

–గతంలో జరిగిన పాలకమండలి సమావేశంలో జెడిఎం, డిడిఎంలను విలేఖరులు ప్రశ్నిస్తూ ట్రేడర్స్‌కు ఇచ్చిన మార్కెట్ షెట్టర్‌లను వారు ఇతరులకు కిరాయికి ఇచ్చుకున్నారని అడుగగా త్వరలోనే అట్టి షెట్టర్‌లను ఖాళీ చేయించి తిరిగి రీ టెండర్ వేయించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామి ఇచ్చారు. అట్టి హామిని తుంగలో తొక్కి అదే డ్రేటర్స్ షెట్టర్స్‌ను కొనసాగిస్తూనే ఉన్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మంగళవారం జరిగిన పాలకమండలి సమావేశానికి పత్రికా విలేఖరులను కూడా పిలువకపోవడం లో ఆంతర్యం ఏంటని, మార్కెట్ ఆదాయాన్ని పక్కదారి పట్టిస్తున్నారా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

### ఫోన్‌లో అందుబాటులోకి రాని మార్కెట్ చైర్మన్:

పాలకమండలి సమావేశం జరుగుతుండగా పత్రికా విలేఖరులకు సమాచారం ఇవ్వకపోవడంతో విలేఖరులు మార్కెట్ చైర్మన్‌కు ఫోన్ చేయగా కనీసం ఫోన్ కూడా ఎత్తకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విలేఖరులు ఆరోపిస్తున్నారు.

# నేడు వామపక్ష విద్యార్థి సంఘాల బంద్..

**హన్మకొండ బ్యూరో.ప్రభాత వార్త.**



వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు జూనియర్ కళాశాలలు కు బంధు నిర్వహించనున్నారు. బందులో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ పిడిఎస్‌యు, ఏఐడిఎస్ఓ, ఏఐఎఫ్ డిసి, ఏఐపిఎస్సి సంఘాలు పాల్గొన్న ఉన్నాయి. వామపక్ష విద్యా సంఘాల డిమాండ్స్ ఈ క్రింది విధంగా ఉన్నాయి. విద్యాశాఖ మంత్రిని నియమించాలి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఈఓ,లెక్చరర్,ప్రిన్సిపాల్ పోస్టుల భర్తీ చేయాలి. అద్దె భవనాల నడుస్తున్న గురుకులాలు హాస్టల్ భవనాలకు సొంత భవనాలు నిర్మించాలి. ఎన్ ఈ పి 2020 రద్దుచేసి తెలంగాణ అసెంబ్లీలో అమలు చేయకుండా తీర్మానం చేయాలి. పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలి పెండింగ్ మే స్ చార్జీలు,కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలి అని వారు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ హాకీం నవీన్ మరియు వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొననున్నారు.

# లారీని దొంగిలించిన అంతర్‌రాష్ట్ర దొంగల అరెస్ట్

## - 50వేల నగదు, రెండుసెల్‌ఫోన్లు స్వాదీనం



*జనగామ టౌన్, జూలై 22 ప్రభాతవార్త :* లారీని దొంగిలించిన అంతర్‌రాష్ట్ర దొంగలను అరెస్ట్‌చేసినట్లు ఏసీపీ పండరిచేతన్ నితిన్ ఐపీఎస్ తెలిపారు. లారీ దొంగతనంకు సంబంధించి ఫిర్యాదిదారుడు జనగామ మండలం వడ్లకొండకుచెందిన గొరిగె మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కేసు నమోదుచేసిన జనగామ పోలీసులు వరంగల్ సీపీ ఉత్తర్వుల మేరకు వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచన మేరకు జనగామ ఏసీపీ పండరిచేతన్ నితిన్, జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం ఉదయం పక్కా సమాచరం మేరకు నిందితులు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని వర్ధమాన్‌నగర్ బందార్‌రోడ్డులో నివాసం ఉండే ఏ1 నందకిషోర్ సుఖ్‌చంద్ ఖాత్రే(40), మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌లోని మాణిక్‌బాగ్ రోడ్, విజయప్యాలెస్‌కాలనీలో నివాసం ఉంటున్న ఎ2 సల్మాన్ మన్సూరి (32) పెంబర్తి శివారు హైవేమీద ఉన్న పెట్రోల్ బంక్ వద్ద ఉండగా ఎస్ఐ ఎం.భరత్ తన సిబ్బందితో పట్టుకొని విచారించగా వారుచేసిన నేరం ఒప్పుకున్నారని, వెంటనే నిందితుడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారినుంచి రూ.50వేల నగదు, రెండు మొబైల్‌ఫోన్లు స్వాదీనంచేసుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా నిందితులు దొంగతనాలు ఎంచుకున్న తీరును వివరించారు.. నిందితుడు నందకిషోర్ సుఖ్‌ఛంద్ ఖాత్రే తల్లికి నోటిక్యాన్సర్ ఉందని తెలిసి చికిత్సకోసం డబ్బులు ఎక్కువ ఖర్చు కావడం వలన లారీ నడపడం వలన వచ్చిన డబ్బులు చికిత్సకు సరిపోకపోవడంతో ఏదైనా అక్రమ మార్గంలో డబ్బుసంపాదించడానికి లారీలను దొంగిలించి మహారాష్ట్ర రాష్ట్రానికి తీసుకవెళ్లి ఇతరులకు అమ్మాలని మొదట తెలంగాణ రాష్ట్రంలోని ఆసిఫాబాద్ పోలీస్‌స్టేషన్, మహబూబ్‌నగర్ జిల్లాలో, దేవరకద్ర పోలీస్‌స్టేషన్, సిద్దిపేట టౌన్, జిల్లాలోని, చేర్యాల పీఎస్ పరిధిలో, మెదక్ టౌన్, జిల్లాలోని, నర్సాపూర్ పీఎస్, జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల పీఎస్, మంచిర్యాల జిల్లా చెన్నూరు పీఎస్ పరిధిలలో, కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జల్లాలోని, తాళికోటి పీఎస్ పరిధిలో, చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని మహాసముంద్ పీఎస్ పరిదిలో, మధ్యప్రదేశ్‌లో, నర్సింగపూర్ జిల్లా, కరేలి పీఎస్ పరిధిలో లారీల దొంగతనంతోపాటు లారీలో ఉన్న కందిపప్పు, ఇతర సరుకుల లోడును రవాణా చేసే సమయంలో సరుకులను మోసంచేసి అమ్ముకున్న కేసులలో జైలుకు కూడా వెళ్లివచ్చాడన్నారు. ఈక్రమంలోనే గతనెల జూన్ మూడవ వారంలో వడ్లకొండ వద్ద నయారా పెట్రోల్‌బంక్ వద్ద పార్కుచేసిన లారీని దొంగిలించి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్‌కుచెందిన ఎ2 సల్మాన్ మన్సూరి కి రూ.2లక్షలకు అమ్మాడన్నారు. తరువాత తిరిగి జనగామ శివారులో గతంలో చేసిన విధంగా లారీ దొంగతనం చేద్దామని అనుకుని మంగళవారం జనగామలో దిగి అక్కడినుంచి గుర్తుతెలియని ఆటోలో జనగామ శివారులోని హైదరాబాద్ హైవే పక్కన్న ఉన్న పెట్రోల్‌బంక్ వద్ద దిగి ఉండగా పట్టుకున్నట్లు తెలిపారు. కాగా, ఏ2 సల్మాన్ మన్సూరి దొంగిలించిన వాహనాలకు తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్మడం చేస్తుంటాడని, ఈక్రమంలో ఏ1 నందకిషోర్ దొంగతనంచేసిన వాహనాలు అన్నింటిని సల్మాన్ మన్సూరికి అమ్మాడన్నారు. వారి ఇద్దరిపై ఇతర రాష్ట్రాలు అయిన చత్తీస్‌గడ్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రంలోని జనగామ, సిద్దిపేట, చేర్యాల, మహబూబ్‌నగర్, సిరిసిల్లా, దేవరకద్ర పీఎస్ పరిధిలో లారీ దొంగతనం కేసులలో జైలుకు కూడా వెళ్లివచ్చారన్నారు. కాగా, నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐలు భరత్, ఎన్.చెన్నకేశవులు, కానిస్టేబుళ్లు బి.కరుణాకర్, ఎన్.సాగర్, జె.మహేందర్, పి.అరవింద్, ఎస్.నిరంజన్, ఎండి.సాల్మన్ (ఏఓ), నగేష్ లను వరంగల్ సీపీ అభినందించినట్లు తెలిపారు. అదేవిధంగా గుర్తు తెలియని వ్యక్తుల వద్దనుంచి వాహనాలు కొనకూడదని, ఎవరికి అమ్మవద్దని, మీ పరిస ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తులు కనపడితే పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు.




## ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

*చెన్నారావుపేట, జులై 22, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజావ్యరేక విధానాలను ఎండగట్టాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఐ 13వ మహాసభ గుగులోతు నర్సింహ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడి కార్పొరేట్ సంస్థలకే అనుకూలంగా వ్యవహరిస్తున్నాడన్నారు. సామాన్య ప్రజలు అధిక ధరలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభించడం మంచిది కాదన్నారు. అలాగే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. లేని పక్షంలో గత ప్రభుత్వం మాదిరిగానే ప్రజల తీర్పు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంపెల్లి మునీశ్వర్, అక్కపెల్లి రమేష్, మండల కార్యదర్శి అనంతరెడ్డి, సాంబయ్య, రాజు, గోవిందు, బొంత కొమురయ్య, ఆడుప సత్తయ్య, మండల నర్సయ్య, జన్ను సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాది పరీక్షలు

*దుగ్గొండి, జులై 22, ప్రభాతవవార్త*



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాది పరీక్షలు మంగళవారం టీబీ ముఖ్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ 53 మందికి బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైకో బ్యాక్టీరియా ద్వారా క్షయ వ్యాది వస్తుందన్నారు. టీబీ వ్యాదిఉన్న వ్యక్తి దగ్గిన తుంపర్ల గాలి ద్వారా సోకుతుందన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల బారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్‌నర్సు సబిత, జ్యోతి, ఎల్టీ స్వప్న, ఐసిటిసి కౌన్సిలర్ కుమారస్వామి, టీబీ సూపర్‌వైజర్ శ్రీనాథ్, శ్రీధర్, ఏఎన్ఎం కత్తి సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశాలు సరళ, సునిత, రాధిక తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గిర్నిబావిలో మందపల్లి పల్లె దావఖాన ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో డా.వనమాల విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, ఏఎన్ఎం విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఆశాలు పాల్గొన్నారు.

## షీ టీమ్ ఎస్ఐని కలిసిన పలువురు

*నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త*




నర్సంపేట నూతన షీటీమ్ ఎస్‌గా బాధ్యతలు చేపట్టిన స్వాతిని బీసీ పవర్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వరంగంటి కవిత ఆధ్వర్యంలో బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు అధికార ప్రతినిధి ఆబోతు రాజుయాదవ్, మచ్చిక రాజుగౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేటలో ఉండబడిన ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కాలేజీలు మెడికల్ కాలేజీలు ఎడ్యూకేషన్ కేంద్రంగా మారుతున్న సమయలో మహిళలు, విద్యార్థులు సమయంలో మహిళలు విద్యార్థులు ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవడం కోసం, జిల్లా పోలీస్ శాఖ నర్సంపేటకు షీటీం శాఖను కేటాయించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడిగా మనోజ్‌కుమార్

*చెన్నారావుపేట, జులై 22, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ చెన్నారావుపేట మండల యూత్ అధ్యక్షుడిగా మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన యువకుడు మంచోజు మనోజ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం నియామకపత్రాలు అందించారు. ఈ సందర్భంగా నూతన యూత్ అధ్యక్షుడు మనోజ్‌కుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలో తనకు ఈ పదవవి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా యువజన స్థాయిలో గ్రామ స్థాయి నుండి పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు కోసం పాటుపడుతానన్నారు.

## ఏరువాడక సాగుబడి పంటల ఆరోగ్యదీపిక కార్డుల పంపిణి

*దుగ్గొండి, జులై 22, ప్రభాతవార్త*

మండలంలోని మహ్మదాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు మండల వ్యవసాయ అధికారి మాధవి మంగళవారం ఏరువాక సాగుబడి పంటల ఆరోగ్యదీపిక కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టా పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతుకు కార్డు ద్వారా ఎరువులను విక్రయిస్తారన్నారు. భూమి ఉన్న రైతులు కార్డులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, నోడల్ అధికారి విజయభాస్కర్‌రెడ్డి, ఏఈవో రాజేష్, సీవో ముద్రబోయిన రమేష్, ప్రకాష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# భాదిత కుటుంబానికి చేయూత



*తరిగొప్పుల, జూలై 22 ప్రభాతవార్త :* తరిగొప్పులమండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన భోగం ఆగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుమారులు కనకయ్య, శ్రీను లను రెయిన్బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. యూత్ అధ్యక్షుడు భోగం అనూప్, జొన్నగోని రాజు, సభ్యులు మంచినీళ్ల హరిప్రసాద్, పాల్గొన్నారు.




## ఒక్క రోజు శాస్త్రవేత్తలుగా జూకల్ విద్యార్థులు

*చిట్యాల, జూలై 22 ప్రభాతవార్త:*




మండలంలోని జూకల్ హైస్కూల్ కు చెందిన నలుగురు విద్యార్థులు ఒక్కరోజు శాస్త్రవేత్తలు గా వ్యవహరించ నున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమం 119 వ సంచిక ఫిబ్రవరి నెలలో చేసిన సూచనల మేరకు పాఠశాలల విద్యార్థులలో శాస్త్రీయ దృష్టి కోణాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం జిజ్ఞాస అనే ప్రాధాన్యత గల కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఆన్లైన్ పరీక్షల ద్వారా దేశవ్యాప్తంగా ఎంపికైన విద్యార్థులకు శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా శాస్త్ర సంబంధిత అంశాలపై చర్చించే అవకాశాలు కల్పించారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆన్ లైన్ పరీక్ష లో అత్యంత ప్రతిభ కనబరిచి పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరగని కృష్ణ తెలిపారు. పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి ఇంద్రపాల శైలేంద్రనాథ్, జంపుల సౌమిత్, ఎనిమిదవ తరగతికి చెందిన మాము నూరి నిశాంత్, కౌటం అభిలాష్ లు ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థులకు సి ఎస్ ఐ ఆర్ సి ఎఫ్ టి ఆర్ ఐ, నుండి అధికారికంగా ఆహ్వానం అందినట్లు చెప్పారు. జూలై 24న కర్ణాటక రాష్ట్రం, మైసూరు నగరంలోని సి ఎస్ ఐ ఆర్, సి ఎఫ్ టి ఆర్ ఐ , కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ , సెంట్రల్ ఫుడ్ టెక్నాలజికల్ రీసెర్స్ ఇనిస్ట్యూట్ కేంద్రంలో నిర్వహించనున్న శాస్త్రవేత్తలతో ఇంటరాక్షన్ కార్యక్రమంలో ఒక్కరోజు శాస్త్రవేత్తలుగా పాల్గొంటారని తెలిపారు. ఇందుకోసం ఎంపికైన విద్యార్థులు బయలుదేరారని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యా య బృందం విద్యార్థులను అభినందించారు.

## నకిలీ రిపోర్టర్‌పై చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్, ఎస్పీ లకు ఫిర్యాదు చేసిన కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు

*భూపాలపల్లి, జూలై 22, ప్రభాతవార్త*



యూట్యూబ్ ఛానల్ పేరుతో ప్రజలను,అధికారులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతూ... జర్నలిజం వృత్తికే విలువ లేకుండా చేస్తున్న రిపోర్టర్ అని చెప్పుకుని తిరిగే వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి కాకతీయ క్లబ్ జర్నలిస్టులుకోరారు. మంగళవారం ప్రెస్ క్లబ్ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ను వేరు వేరుగా కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో నివాసము ఉంటూ యూట్యూబ్ ఛానల్, పత్రిక పేరుతో ఇష్టారాజ్యంగా చలామణి అవుతు మరో పత్రికలో (న్యూస్ భూమ్) అక్రిడేషన్ కార్డు పొంది (కార్డు నం జెఎస్ బీడీ 03) పని చేస్తున్నుట్లు ఫిర్యాదులు చేశారు. తాను నడిపిస్తున్న యూట్యూబ్ చానెల్ కు అనుమతులు, హక్కులు లేవనీ ఫిర్యాదులో తెలిపారు సమాజంలో తాను జర్నలిస్టునని చెబుతూ బ్లాక్మెయిల్ చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు. సదరు నకిలీ విలేకరి పైన పెద్దపెల్లి, భూపాలపల్లి, హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదు తో పాటు భూపాలపల్లిలో ..రౌడీషీట్ కేసు ఉందని తెలిపారు. ప్రజలను అధికారులను బెదిరింపులకు పాల్పడుతూ జర్నలిస్టుగా చెలమని అవుతున్న "నకిలీ విలేకరి" అక్రిడేషన్ కార్డును రద్దు చేయాలని, ఆయనపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాకతీయ ప్రెస్ క్లబ్ కు చెందిన 80 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు

## ఇందిరమ్మ రాజ్యం పేదలకు వరం



*మోటకొండూర్ జూలై 22 ప్రభాతవార్త*

అర్హులు అందరికీ విడుదలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య అన్నారు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు మండలంలోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు మొత్తం అభివృద్ధి కార్యక్రమాలకు 1 కోటి,22 లక్షల 75 వేల రూపాయల తో కార్యక్రమాలు చేపట్టారు కాటేపల్లి గ్రామంలో సిసిరోడ్డు శంకుస్థాపన , ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ .కదిరేని గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో, పాల్గొని వారికి పట్టు వస్త్రాలు, గొర్రె పొట్టేల్ ను అందజేశారు. ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, చాడ గ్రామంల్9 బీసీ కమ్యూనిటీ హాల్ , స్కూల్ భవనాన్ని, చామాపూర్ గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చేసి పలువురికి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు అందజేశారు..తెర్యాల గ్రామంలో సిసిరోడ్లు , వాటర్ ప్లాంట్ ని, పెద్ద బావి, చాకంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం శంకుస్థాపన, అమ్మానాబోలు గ్రామంలో అంగన్వాడీ భవనం శంకుస్థాపన చేశారు..ఇక్కుర్తి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు , అండర్ డ్రైనేజీ పనులకు , పాఠశాల ప్రహారి గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి తహసిల్దార్ నాగదివ్య, ఎంపీ ఓ చంద్రశేఖర్,హౌసింగ్ ఏఈ రవిచంద్ర, ఏవో రమాదేవి ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎల్లంల సంజీవరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్,మాజీ జెడ్పిటిసి కొంతం మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాధరాజు, కంకల ఎలేందర్ ,గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, జూకంటి మధు ,మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, శశిధర్ రెడ్డి , పైళ్ళ సుధాకర్ రెడ్డి, బోయిని ఝాన్సీ, వంగాల మల్లేష్ గౌడ్ , జల్తార్ రాజు ఉపేందర్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జువెలర్స్ షాప్ యజమానులతో ఎస్. ఐ. సమావేశం

*రాజాపేట, జూలై 22 ప్రభాతవార్త*

మండలంలోని జువెలర్స్ దుకాణాల యజమానులతో మంగళవారం సాయంత్రం ఎస్సై అనిల్ కుమార్ పోలీస్ స్టేషన్ లో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఎస్సై పలు సూచనలు ఇచ్చారు. తప్పకుండా సీసీ కెమెరాలు లోపల బయట ఏర్పాటు చేసుకోవాలని, అధిక మోతాదులో బంగారం దుకాణాలలో ఉండకూడదని, అపరిచితులు వస్తే సమాచారం ఇవ్వాలని వివరించారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

*తుర్కపల్లి, జూలై 22 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామంలో నూతన రేషన్ కార్డులను కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మారగోని శ్రీరామ్ మూర్తి ,గజ్జి వెంకటేష్, బింగి శ్రీధర్, వల్లందాసు బాలు, వంగరి ప్రసాద్, మచ్చ నరేష్ ,లబ్ధిదారులు పాల్గొన్నారు

## బనకచర్ల పై విద్యార్థులకు అవగాహన సదస్సు

*ఆలేరు జులై 22 ప్రభాతవార్త*

ఆలేరులోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బనకచర్లపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా బీఆర్ఎస్వీ అధ్యక్షుడు దరిపెల్లి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాలను రాయలసీమకు తరలించడం కోసం ఏపీ నిర్మించ తలపెట్టిన అక్రమ ప్రాజెక్ట్ పోలవరంబనకచర్ల లింక్ ప్రాజెక్టు గోదావరి, కృష్ణా నదుల యాజమాన్య బోర్డులు, కేంద్రం జల సంఘం, అనుమతులు లేకుండా.. ఆపిక్స్ కౌన్సిల్ లో చర్చ జరగకుండా ప్రాజెక్టు నిర్మించకూడదు.అని, ఏపీ సీఎం చంద్రబాబు నిబంధనలు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ బవకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారని,. ఈ అక్రమ ప్రాజెక్టును ఆదుకోవాల్సిన బిజెపి అడ్డుకోకపోగా పూర్తి సహకారం అందిస్తున్నది. ప్రాజెక్టుకు కావాల్సిన నిధులు కూడా సమకూరుస్తున్నది.అని, తెలంగాణ నీటి హక్కులు కాపాడాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ చంద్రబాబుకు, బీజేపీకి తొంగిపోయి లోపాయకారిగా సహకరిస్తున్నాడు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు ర్యాకల రమేష్ మండల అధ్యక్షుడు మామిడాల భానుచందర్, కుతాటి అంజన్, ఈశ్వర్, పాయజ్, తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

*చింతలపాలెం (ప్రభాత వార్త) జూలై 22:*



కేంద్ర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విరివిగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు బొబ్బ భాగ్య రెడ్డి అన్నారు. మంగళవారం దొండపాడు గ్రామంలో మండల అధ్యకుడు పత్తిపాటి విజయ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి కార్యశాల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి, జిల్లా స్థాయి వరకు ప్రతి ఓటును గెలవాలంటే కార్యకర్తలు , నాయకులు ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధి విధానాలు, పార్టీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తుందని , ఇచిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల నిర్వహణ, బూత్ స్థాయి సమావేశాలు, ఓటర్ల విశ్లేషణ, సోషల్ మీడియా వినియోగం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల మండల ప్రభారీ బాల వెంకటేశ్వర్లు, లింగరాజు, నాగరాజు, రమేష్, వెంకటేశ్వర్లు, నరసింహారావు, మస్తాన్, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు.

*కోదాడ, జూలై 22, ప్రభాతవార్త:*

స్థానిక కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ అర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు అతిథి ప్రాతిపదికన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రా ణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న జువాలజీ, ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులు బోధించేం దుకు సంబంధిత సబ్జెక్టులో పీజీ తో పాటు పీహెచ్ డి, నెట్, సెట్ అదనపు అర్హతతో పాటు బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఓసి, బీసీ విద్యార్థులకు సంబంధిత సబ్జెక్టు పీజీ లో 55 శాతం మార్కులు, ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్కులు మార్కులు ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 25 న శుక్రవారం సాయంత్రం 4:30 లోపు కళాశాలలో దరఖాస్తులు దాఖలు చేయాలన్నారు.

## ఘనంగా శీతల భవాని పండగ



*తుర్కపల్లి, జూలై 22 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో మంగళవారం శీతల భవాని పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శీతల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాపలను చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బద్దు నాయక్, మాజీ సర్పంచ్ మహేందర్ నాయక్ ,బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్, హీరా లాల్, పట్టు, సంతోష్ ,నరేందర్ ,అమర్ ,శంకర్, తండావాసులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జికె సినీప్లేక్స్‌ను ప్రారంభించిన గుత్తా

*కొండమల్లేపల్లి,22జూలై,ప్రభాతవార్త:*



కొండమల్లేవల్లిలోని సాగర్‌రోడ్డులో విష్ణు కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సినీప్లేక్స్‌ను మంగళవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, దేవకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌లు రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. హైద్రాబాద్ తరహాలో గ్రామీణ ప్రాంత ప్రజలకు సినిమా థియేటర్లను ఏర్పాటుచేసి వినోదాన్ని అందించడం మంచి విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జికే సినీ ప్లేక్స్‌యాజమాన్యం,కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి, ఆలంపల్లి నర్సింహ,వద్త్య దేవేందర్‌నాయక్,పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్‌ఖాన్, ఊట్కూరి వేమన్‌రెడ్డి,నాయిని మాధవరెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, కుంభం శ్రీనివాస్‌గౌడ్, సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,బొడ్డుపల్లి సైదులు,కోట్ల జగదీష్,ఎంఎ ఖైసర్‌ఖాన్,చీదెళ్ల వెంకటేశ్వర్లు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిరక్ష్యంలో కాజీపేట కుంటు పడింది

*జూలై 22, ప్రభాతవార్త. కాజీపేట*

:గత పాలకుల నిర్లక్షంతో కాజీపేట అభివృద్ధి కుంటు పడింది అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున సోమిడి జంక్షన్ లో రూ.2 కోట్ల నిధులతో ఏర్పాటు చేయనున్న కాజీపేట నుంచి సోమిడి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కుడా చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కాజీపేట కు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేసిన మేము నేడు అధికారంలో వచ్చిన క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. రెండు డివిజన్ నడుమ ఉండే ప్రధాన రహదారి కావడంతో ప్రజా రవాణాకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సహకారంతో కాజీపేట్ నుంచి సోమీడి వరకు రోడ్డు



పనులను చేపట్టామని అన్నారు. గతంలో కొంత మేరకు జరిగిన పనులను ఇప్పుడు పూర్తి స్థాయిలో చేపట్టామని తెలిపారు. నగర అభివృద్ధిలో కార్పొరేషన్, కుడా సమన్వయంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. సోమిడి జంక్షన్ అభివృద్ధికి రానున్న రోజుల్లో నిధులు కేటాయించి సుందరికరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# పింగిళి కళాశాలలో దాశరథి శత జయంతి వేడుకలు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూలై 22*



:

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల, హనుమకొండలో జూలై 22 న తెలుగు విభాగం ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్య శత జయంతి వేడుకలను నిర్వ హించారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమోళి అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో దాశరథి చిత్రపటానికి పూలమాలవేసి దాశరథికి నివాళులు అర్పించి, మాట్లాడుతూ తెలంగాణ లోని మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరుకు చెందిన కవి, రచయిత దాశరథి కృష్ణమా చార్య నిజాం రాజును ఎదిరిస్తూ రచనలు చేశారనీ, తెలంగాణ విముక్తి కోసం కృషి చేశారని,!!నా తెలంగాణ కోటి రత్నాల వీ!!ణఅని సగర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమా నికీ ప్రేరణనందించారని, ఎన్నో సినిమా పాటలను రచించి, సాహితీ గౌరవం తీసుకొచ్చారని, ఇలాంటి గొప్ప కవులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కూడా రచనలు చేయాలని ఆకాంక్షి ంచారు. తెలుగు విభాగాధిపతి ఎస్. మధు మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్య జీవిత విశేషాలను, రచనల గూర్చి సమగ్రంగా తెలిపి, ప్రతి సంవత్సరం దాశరథి జయంతి సందర్భంగా!!తెలంగాణ రాష్ట్రంలో!! సాహిత్యరంగంలో కృషిచేసిన వారికి!!తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం!!దాశరథి సాహిత్య పురస్కారం!!అంద జేస్తోందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామా రత్నమాల, ప్రొ .బి. సునీత, డా. రాజు, వైష్ణవి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమ ఆనంతరం నిర్వహించిన ఉపన్యాస పోటీ లో ౘృతి, శ్రీవల్లి, పావని లకు ప్రిన్సిపాల్ బహుమతులు అందించారు .

# నాయిని రాజేందర్ రెడ్డికి అభినందనలు తెలిపిన టీఎన్జీవోస్

*ప్రభాతవార్త సుబేదారి :హనుమకొండ*

జిల్లా టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని క్యాంపు కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా అభివృద్ధికి వారు చేస్తున్న కృషిని అభినందిస్తూ పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కొరకు ఉద్యోగులందరూ కృషిచేస్తూ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యలను శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కొరకు నాయిని రాజేందర్ రెడ్డి సహచర ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రాష్ట్రంలో రెండో పెద్ద నగరంగా పేరుందిన వరంగల్ మహానగరంలో క్రీడా పాఠశాల, ఆధునిక సదుపాయాలతో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరడంతో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం త్వరలోనే పనులు



ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొనడం జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తుందని ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, గౌరవాధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘ నేతలు రాము నాయక్, లక్ష్మీ ౖప్రసాద్, జిల్లా నేతలు రాజమోళి, సురేష్, రాజేష్ ఖన్నా, భగవాన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రాజీవ్, భరత్, ఉదయ్, అశోక్, అనూప్, కృష్ణ ,ప్రణయ్ ,హరినాథ్ పృద్వి, సుధాకర్, శ్రీనివాస్, నిఖిల్, మెహబూబ్, హమీద్, శంకరయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొని శాసనసభ్యులు న్యాయం రాజేందర్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.

# రీజినల్ మేనేజర్ పై జరిగిన దాడిని ఖండించిన మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్

*జూలై 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను పై డిపార్ట్మెంట్ కు చెందిన కొంతమంది వ్యక్తులు బయట వ్యక్తులను పంపి దాడికి ఉసి కొలిపి రీజినల్ మేనేజర్ పై దౌర్జన్యం చేయడాన్ని ఖండిస్తున్నామని మాదిగ ఉద్యోగుల సమైక్య వరంగల్ రిజినల్ ఇన్చార్జిలు గడ్డం తిరుపతి , బట్టు స్వామి రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ఆల్ గవర్నమెంట్ డిపార్ట్మెంట్స్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీలు ఖండించాయి. వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను పై 19 07 2025 న జరిగిన దాడి ని ఖండిస్తూ , సోమవారం రీజినల్ మేనేజర్ యొక్క కార్యాలయంలో కలిసి దాడికి ప్రోత్సహించిన వారిని దాడికి పాల్పడిన వారిపై శాఖ పరమైన చర్యలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకొనాలని కోరారు. జరిగిన సంఘటన బాధాకరమని తెలియజేస్తూ , కార్మికుల పక్షపాతి, సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నటువంటి రిజినల్ మేనేజర్ పై దాడి చేసిన వారు ఎంతటి వారైనా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రిజినల్ మేనేజర్ పక్షాన నిలబడుతుంది అని తెలియజేస్తూ, దాడులను ఉపేక్షి ంచమని ఏదైనా సమస్యలు ఉంటే సామరస్యపూర్వకంగా తెలియజేయాలి కానీ ఉన్నతాధికారులపై దురుసు ప్రవర్తన సరికాదని , ఎండి ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తున్నటువంటి ఉన్నతాధికారులను ఓడి డ్యూటీల కొరకై ఒత్తిడి చేస్తూ వారి విధులకు ఆటంకం కల్పిస్తూ దాడులకు ప్రయత్నించడం సరైన పద్ధతి కాదు అని తెలియజేస్తూ, ఇకముందు ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా పోలీస్ శాఖ వారు కూడా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసు తీసుకోవాలని పత్రికా ముఖంగా పోలీస్ శాఖ వారిని కూడా కోరడం జరుగుతుంది అని అన్నారు. రీజినల్ మేనేజర్ ను కలిసి న వారిలో బొడ్డు దయాకర్ (మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్), కుమ్మరి రాజయ్య ,ఆకారపు మురళి , తోట శ్రీనివాస్, (మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు), మంద రాజు (ఫారెస్ట్ డిపార్ట్మెంట్ , మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అన్ని విభాగాల ప్రభుత్వ శాఖల ఎం.ఈ.ఎఫ్ ఇంచార్జ్ లు బండారి కుమార్ ,ప్రభాకర్ , కర్ణాకర్ , రవి, సదానందం , అనిల్ , కార్తీక్ , రమేష్ , నమిండ్ల సంపత్ , వి చిరంజీవి , తదితరులు పాల్గొన్నారు.




# నేడు జరిగే విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి.

*జులై 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని తి.నీదీళీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లో కొట్టుమిట్టాడుతున్నాయని వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులంది ఇవ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలను సీజ్ చేయాలని.. ప్రైవేట్ విద్యాసంస్థలలో షూ, టై, బెల్ట్, పాఠ్యపుస్తకాల దందా పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 23 నాడు జరిగే విద్యాసంస్థల బందును తల్లిదండ్రులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# గీత కార్మికుడిని పరామర్శించిన రమేష్ గౌడ్

*జులై 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం లింగమోరి గూడెం గ్రామానికి చెందిన గర్వాందుల కృష్ణ మూర్తి గౌడ్ వృత్తి రీత్యా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తుఈ నెల 13 న కింద పడటం జరిగింది. ఈ ప్రమాదంలో కృష్ణమూర్తి గౌడ్ నడుము విరగడంతో పాటు వెన్నె ముఖభాగం గాయం కావడం జరిగింది. కృష్ణమూర్తి గౌడ్ తాటి చెట్టు పై నుంచి పడగానే చూసిన తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ కు తరలించడం జరిగింది. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మంగళవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణమూర్తి గౌడ్ ను పరామర్శించడం జరిగింది. ప్రభుత్వం నిరుపేద కుటుంబానికి చెందిన కృష్ణమూర్తి గౌడ్ కు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేలు, ఐదు లక్షలు ఎక్స్ గ్రేషియా వెంటనే మంజూరు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణాలో ఎదో ఒక ప్రాంతంలో ప్రతిరోజు తాటి చెట్ల పై నుంచి పడి చనిపోవడం, తీవ్ర గాయాలు పాలు కావడం జరుగుతుందన్నారు. . రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ప్రమాదానికి గురైన 710 మందికి ఇవ్వాల్సిన 12 కోట్ల 96 లక్షలు వెంటనే చెల్లించాలని, నందనంలో తాటి, ఈత, నీరా ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. కృష్ణమూర్తి గౌడ్ ను పరామర్శించిన వారిలో మడిపెల్లి రమేష్ గౌడ్, శ్రీ నాద్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు

మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** నిరుద్యోగ యువతీ యువకులు జ్ఞానాన్ని పెంపొం దింపుకొని ఉద్యోగ అవకాశాలు పొందేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహద పడతాయని, గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, అదనపు కలెక్టర్ మహేందర్ జి తో కలిసి జిల్లా కేంద్రంలో 25 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనంను, లైబ్రరీ బిల్డింగ్ లోపల 16.50 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, కొత్తగా నిర్మించిన టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ ఎంత ముఖ్యమో జ్ఞానం పెంపొం దించు కోవడం అంతే ముఖ్యమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి చేరుకొని పుస్తక పఠన చేసుకునే అలవాటు అలవర్చు కోవాలని సూచించారు. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు విద్యా లయాలు, లైబ్రరీలు ఎంతగానో దోహద పడతాయని, జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆరుబయట పుస్తక పఠనం చేయడానికి 10 లక్షల రూపాయలతో పలు రకాల చెట్లను పెంచడం, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టుట జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని, జిల్లా కేంద్రం లోని రోడ్లను విస్తరణకి చర్యలు తీసు కోవడంతో పాటు కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్ ఆధునికరణ పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని తెలిపారు. గ్రంథా లయాలలో పుస్తక పఠన చేసి ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరు ఏదైనా ఒక రూపంలో సహకరించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చెయ్యాలని, పోటీ పరీక్షల సమయంలో మధ్యాహ్న భోజనం అందించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు నైపుణ్యం పెంపొందించు కోవడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నదని, ఇప్పటికే ఒక ఐటీ రంగం ములుగులో ఏర్పాటు కాగా మరో రెండు ఐటి రంగాలను ఏర్పాటు చేయడానికి నాలుగు కోట్ల రూపాయలతో భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల వివరాలు పర్యాటకులు తెలిసే విధంగా జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ వద్ద జంక్షన్ ఏర్పాటు చేసి పొందుపరిస్తామని, ములుగును ప్రేమిస్తున్నా అనే నినాదాన్ని వెలుగులోకి తేవడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన హంగులతో ఏర్పాటు చేయనున్న నూతన బస్టాండ్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న రియాజ్ మాట్లాడుతూ పుస్తక పఠన ద్వారానే ప్రతి ఒక్కరికి అన్ని విషయాలు తెలుస్తాయని, ములుగు జిల్లా అటవీ ప్రాంతం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందడానికి మంత్రి సీతక్క తీసుకున్న చర్యలు ఎంతో గొప్పవన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ములుగు జిల్లా నేడు ఇంత అభివృద్ధి చెందడానికి విద్యనే కారణమని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రం లో డిసిసి బ్యాంకు ములుగు బ్రాంచి నూతన ప్రాంగణ ప్రవేశం ను తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు (టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు.





# రైతుల సంక్షేమానికే ప్రజాప్రభుత్వం పెద్దపీట: మంత్రి సీతక్క

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలో రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్, 1000 మెట్రిక్ టన్నుల నూతన గోదాం భవనంను మంత్రి సీతక్క, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు మంగపేట మండలంలో కొత్త కొత్త వ్యవసాయ పరికరాలతో వ్యవసాయ రంగంలో అత్యధిక దిగుబడిని సాధిస్తున్నారని మన ములుగు నియోజకవర్గంలో ములుగు మండలం పెద్ద మండలంగా ఉండే అది మల్లంపల్లి మండలం ఏర్పడ్డాగా చిన్నగా అయిపోయిందని దాని తర్వాత మంగపేట మండలం పెద్దదని ఇక్కడ ఎక్కువ శాతం రైతులు వ్యవసాయం మిర్చి, వరి పంటలు అత్యధిక దిగుబడి ఉంటుందని అన్నారు. రైతులకు చేతికొచ్చిన పంటను నిల్వ ఉంచుకోనుటకు రైతు వ్యవసాయ నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారం అందించడానికి డిసిసి చైర్మన్, మార్కెట్ చైర్మన్, వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం రాజుపేట గ్రామంలో ఎఫ్ఎస్‌సిఎస్ షాపింగ్ కాంప్లెక్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిఒ సర్దార్ సింగ్, ఏపిఒ వసంతరావు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## విపత్కర పరిస్థితులలో అప్రమత్తంగా ఉండండి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, పిడుగుపాటుకు గురికాకుండా అప్రమత్తతతో ఉండి తగు చర్యలు చేపట్టాలని, టోల్ ఫ్రీ నెంబర్ కి సలహాలు, సూచనలు, సందేహాల నివృత్తి కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కాల్ చేయాలని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. కారుమబ్బులు కమ్ముకుని.. భారీ శబ్దాలతో ఉరుములు.. కళ్ళు మిరుమిట్లు గొలిపే మెరుపులు వస్తున్నాయంటే పిడుగులు పడతాయని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ పిడుగుపాటుకు ఎన్నో పశువులు, ఎంతో మంది మనుషులు మరణిస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద ఉన్నవారే ఈ పిడుగుపాటుకు గురవుతున్నారని, అసలు ఈ పిడుగుపాటు నుంచి రక్షించుకోవడం ఎలా..? ఎక్కడ ఉంటే పిడుగు మనమీద పడకుండా ఉంటుంది...? పిడుగు పడకుండా ఉండాలంటే ముందుగా పిడుగు పడే అవకాశం ఉన్నప్పుడు బయట తిరగక పోవడం మంచిదని, ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బయటకు వెళ్లక పోవడమే ఉత్తమమని తెలిపారు.

# ములుగు వార్త

## వాహన తనిఖీలు విస్తృతంగా చేపట్టిన పోలీసులు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,





ములుగు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో ఎస్హెచ్ఓ లు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. సంఘ విద్రోహక చర్యలు అరికట్టేందుకుగానూ, ఆయా స్టేషన్ల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా నివా రించేందుకు గానూ ఈ తనిఖీలు చేపట్టినట్లుగా తెలుస్తుంది. అదే విధంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలలో పశువుల అక్రమ రవాణా నివారణకు, గంజాయి వంటి మత్తు మాదకద్రవ్యాల రవాణా అరికట్టేందుకు పోలీసులు ఈ వాహన తనిఖీలు చేపట్టినట్టు సమాచారం. ప్రజలకు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అనుమానాస్పద వస్తువులు కనిపించినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించగలరని జిల్లా పోలీసు వర్గాలు తెలిపాయి.




## నీటి నిలువలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

సిహెచ్ఓ వెంకటస్వామి

**చొప్పదండి ప్రభాతవార్త,** ప్రజా నివాసాలలోని సమీపంలో నీటి నిల్వలు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు ఈ మేరకు మంగళవారం పట్టణంలో డ్రైడే నిర్వహించగా వారు పలు వార్డులను సందర్శించి నీటి పరిసరాలను సున్నంగా పరిశీలించారు ఈ సందర్భంగా నీటినిలువ ఉన్న వాటిని పారబోశారు ప్రజలకు అవగాహన కల్పించారు నీటి నిలువవల్ల దోమలు ఉత్పత్తి అవుతాయని దానివల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందని అన్నారు మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జాకీర్ హుస్సేన్ఏఎన్ఎం నల్లల పుష్పలత ఎంపీహెచ్ఏ ఆశా వర్కర్లు పి సుజాత కే వసంత తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వం

ప్రతీ ఒక్క మహిళా మహిళా సంఘాలలో చేరాలి...
మహిళా సంఘం సభ్యురాలు ప్రమాధవశాత్తు మృతి చెందితే రూ.10 లక్షల భీమా...
ప్రతీ ఒక్క సంక్షేమ పథకం మహిళా పేరు తోనే...
మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు...
పేదల ఆకలి తీర్చిన నూతన రేషన్ కార్డులు పంపిణీ
రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క





**మేడారం ప్రభాతవార్త (జూలై 22)** ప్రజా సంక్షేమానికి కాంగ్రేసు ప్రభుత్వం పెద్దపీట వేసింది. మంగళవారం ఈరోజున తాడ్వాయి మండల కేంద్రము లోని విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క మాట్లా డుతూ సీఎం రేవంత్ అన్న గారు ఆడబిడ్డల పేరుతోనే రేషన్ కార్డులు ఇవ్వాలని కోరగా మన తాడ్వాయి మండలానికి 1299 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయన్నారు అదేవిదంగా రేషన్ కార్డుల లో యాడ్ చేసినవి 590 రేషన్ కార్డులు . రేషన్ కార్డు అనేది నిరంతర ప్రక్రియ, నూతనంగా వివాహం అయిన వారు ప్రతీ ఒక్క పేదవాళ్ళు అప్లై చేసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా పేద ప్రజల ఉసురు తీసుకుందన్నారు . రేషన్ కార్డు ప్రతీ పేదవాడికి ఒక వరం అని కొనియాడారు. ..పేదలకు కొత్త బంగారులోకం పేదలకు ఈథేన్ కార్డులు కొత్తబంగారు లోకం వలె భవుష్యత్తుగా నిలుస్తాయన్నారు. రేషన్ కార్డులు వచ్చిన ప్రతీ ఒక్కరూ సెప్టెంబర్ నెలలో సన్న బియ్యం తీసుకోవాలని సూచించారు. పేదల ఆకలిని తూర్చెందుకు ప్రజాప్రభుత్వం చేయుత నిచ్చిందన్నారు. పేదప్రజలు కూడ ప్రభుత్వ మేలును దృష్టిలో పెట్టుకుని కాంగ్రేసు ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని సీతక్క కోరారు. మండలం పరిదిలోని అన్నిగ్రామాల నుంచి మహిళలు యువతులు, యువకులు నాయకులు కార్యకర్తలు జాతరను తలపించే విధంగా హాజరవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ..పెద్దసంఖ్యలో హాజరైన నాయ కులు,,ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, స్థానిక తహసీల్దార్ సురేష్ బాబు, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు, సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చు పటేల్, గౌరవ మండల అధ్యక్షులు అనంత రెడ్డి , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు ,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ సర్పంచులు ఇర్ప సునీల్, మంకిడీ నరసింహ స్వామీ, అశ్విని సూర్య నారాయణ, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోడి సతీష్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## గండేపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు టై ,బెల్టు బ్యాడ్జిలు పంపిణీ



**ప్రభాతవార్త ఏటూరు నాగారం :** ఏటూరు నాగారం మండల కేంద్రంలో గల కాపు వాడకు చెందిన ప్రైమరీ నార్త్ స్కూల్ విద్యార్థులకు గండపల్లి ఫౌండేషన్. చైర్మన్ గండేపల్లి నర్సయ్య ఆధ్వర్యంలో టైలు బెల్టు బ్యాడ్జీలు 110 మంది విద్యార్థినీ విద్యార్థులకుఉచితంగా అందించడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఏటూర్ నాగారం ఎంఈఓ. కోయడ మల్లయ్య జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ సాంబశివరావు నార్త్ స్కూల్ హెడ్మాస్టర్ రాజా శేఖర్ మరియు లొట్టపెట్టల రాజేష్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కటుకూరి రాధిక,గండేపల్లి ఫౌండేషన్ సభ్యులు. గండేపల్లి వెంకటయ్య, గంప కిరణ్, లక్కీ సాగర్, గండేపల్లి నవీన్, గండేపల్లి చౌక్కా రావు, తదితరులు పాల్గొనడం జరిగింది

# కాలయాపనలో మేడారం క్యూలైన్ల పనులు

*మేడారం ప్రభాతవార్త (జూలై 22)*



సమ్మక్క సారలమ్మ దేవతల ను దర్శించుకునేందుకు భక్తులురలి వస్తున్నారు .వచ్చే ఏడాదిలో జరిగే మహజాతరకు భక్తుల కోసం నిర్మిస్తున్న క్యూలైన్ల పనులు కాలయాపనలో కొట్టుమిట్టాడుతున్నాయి. గతంలో ఇదేక్యూలైన్లపై ప్రతీ ఏడాది లక్షలాది రూపాయలను ఖర్చుచేస్తు దేవాదాయ శాఖద్వార మేదరి తడికెలను తెప్పించి వేసేది.కాని నిదులు దుర్వినియేగం అవుతున్నాయి. ఇలాకాకుండా శాశ్వతంగా పనులు ఉండెందుకు మాస్టర్ ప్లాన్ చేసి క్యూలైన్లపైన రేకులను ఏర్పాటు చేస్తున్నారు. గద్దెలకు కుడివైపున క్యూలైన్ పైన రేకులు వేశారు. ఇంకాకొన్నపనులు మిగిలాయి, ఈపనులను దేవాదాయ అధికారులు గాని సంబంధిత శాఖ అధికారులు గాని చూడక పోవడంతో పనులు కాలయాపన చేస్తున్నారనె ఆరోపనలు వస్తున్నాయి. రెండొదపాగా కళ్యానమండపం పక్కన ఉన్నక్యూలైన్ల పైనకూడ రేకుల పనులు చేపట్టాల్సి ఉంది. ఈపనులే ఇంకాపూర్తికాలేదని ఆపనులు ఇంకా ఎప్పుడు ప్రారంభిస్తారొ అని భక్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. సంబందిత శాఖ అధికారులు దృష్టిపెడితె కాంట్రాక్టర్ పనులపై శ్రద్దపెట్టె అవకాశం ఉందంటున్నారు. కోట్లరూపాయలతో మేడారంలో చెపట్టె తాత్కా కంగా చేపట్టె పనులు కాలయాపన చేస్తున్నారంటె ఇప్పుదు ఈపనులు కూడా అదేకోవకు వస్తున్నట్లు కనిపిస్తుంది.

# చినుకు పడితె...రోడ్లుచిత్తడి,చిత్తడె

మండలంలో కురిసిన అకాల వర్షానికి రోడ్లపై నీళ్ల నిలిచె
కాటాపురం ఏరియాలో రోడ్లపై నీల్లు నిలిచె
అదికారులు ఏమాత్రం చెవిన పెట్టకపోయె,





**మేడారం ప్రభాతవార్త (జూలై 22)** చినుకు పడితే రోడ్లు చిత్తడిగా అవుతున్నాయి మండలంలో మంగ ళవారం అకాలవర్షం కురిసింది చినుకు చినుకు కాస్తా పెద్దగ మారింది. కాటాపురంలో కురిసిన వర్షానికి పాతబస్టాండు, రామాలయం ముందట, నీల్లునిలిచాయి, పాతమెడికల్ షాపు ఎదురుగా కూడ నీళ్లు మడుగుగ్గా నిలిచాయి. ఈక్రమంలో కాలినడకన వెల్లె కూలీలు ఇబ్బంది ఏర్పడింది. అంతేకాకుండా బీరెల్లిలో కూడప్రదాన రోడ్లపై,వీదిరోడ్లలో నీళ్లనులిచాయి. నార్లాపురంలో కూడ ఇదేవిదంగా రోడ్లు చినుకు పడి చిత్తడి గా మారాయి. వర్షంకురినప్పుడల్లా ఇదేపరిస్తితి నొలకుంటుందని గ్రామస్తులు తెలిపారు. కాటాపురంలో పైన తెలిపిన ఏరియాలలో ఎప్పటినుంచొ రోడ్డు ఈ విథంగా మారుతున్నకయి. అధికారులె రోడ్లపరిస్తుథిని చూసినప్పటికి, గ్రామస్తులు సైతం చినుకు పడిచిత్తడిగా మారుతున్నాయి. ఇదేముటని అడిగినప్పటికి నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారు. ఎంతోకాలంగా రోడ్లు అద్వాన్నంగా ఉండెను. ప్రజాప్రభుత్వం వచ్చిందని ప్రజలు సంతోష పడుతున్నారు. కాని అధికారులు మాత్రం అదేమిపట్టనట్లుగా ఉంటున్నారనె వమర్షలు వస్తున్నాయి. రామాలయ వీది రోడ్డులో సైడుకాలువ వర్షపునీళ్లు వరదతొ ప్రవహించింది డ్రైనేజి నిర్మాణం లేకపోవడం మూలంగా కాలువ పూడిపోతుంది, ఈవర్షాకాలమైతె మండలంలొ కురిసిన వర్షానికి లోతట్టు గ్రామాలలో ఇండ్లచుట్టునీళ్లు చేరుతున్నాయి.

# మల్యాల లో మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



మండల కేంద్రంలో మంగళవారం కరీంనగర్ మాజీ ఎంపీ, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మల్యాల మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేకులు కత్తిరించి సంబరాలు నిర్వహించారు, కార్యక్రమంలో పోతారం, నూకపల్లి సింగిల్ విండో చైర్మన్లు ఐల్నేని సాగర్ రావు, బోయినపల్లి మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ తైదల శ్రీలత, తాజా మాజీ సర్పంచులు సుంకే లచ్చన్న, గడ్డం మల్లారెడ్డి , ఎడిపల్లిఅశోక్, బుచ్చన్న, గంగర్నాజ , సీనియర్ నాయకులు సామల దేవరాజ ౖ, అనిల్ రెడ్డి, అజార్, కొంక నరసయ్య, మిట్టపల్లి దశరథం , కాళీ కంటి స్వామి, అరుణ్ ,బెజ్జంకి చిన్న దుర్గయ్య, గుర్రం మల్లేశం ,చందు, రియాజ్ చర్ర రమేష్, కాంతయ్య పాల్గొన్న

# బి ఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలోని మద్దుట్ల గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ మేరకు మంగళవారం మధుట్ల బి ఆర్ ఎస్ కు చెందిన అరుణ్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సత్యం రావు తో పాటు మరో 30 మంది అనుచరుల తో కలిసి కాంగ్రెస్ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు, ఈ మేరకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, మాజీ ఎంపీపీ దారం ఆది రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వెల్మ లక్ష్మారెడ్డి,స్థానిక నాయకులు శ్యాంసుందర్ మైపాల్ రావు, నరేష్, శరత్, మిలిటరీ శ్రీనివాస్ ,నులుగొండ సురేష్ పాల్గొన్నారు

# పంటలకు నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి

## జయశంకర్ భూపాలపల్లి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

పంటలకు నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం నానో యూరియా వినియోగం, ఎరువులు సక్రమ సరఫరాపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార సంఘాల సీఈఓలు, ఇన్పుట్ డీలర్లు తో ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ








సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరైతుల భద్రత, శాస్త్రీయ పద్ధతుల్లో సాగును ప్రోత్సాహం కల్పించే క్రమంలో నానో యూరియా వినియోగం పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులతో పాటు సహకార సంఘాల సీఈఓలను ఆదేశించారు. నానో యూరియా వాడకం వల్ల మొక్కల పెరుగుదల బాగా ఉంటుందని, కావాల్సిన పోషకాలు అందడంతో పాటు శక్తి పర్యావరణహితమైనదని తెలిపారు. రైతులు దానివల్ల వ్యయాన్ని తగ్గించుకొని అధిక దిగుబడి సాధించగలరని వివరించారు. ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు, ఉద్యాన, సహకార సంఘాల సీఈవోలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫీల్డ్ డెమో, గ్రామ సభల ద్వారా నానో యూరియా ప్రయోజనాలు రైతులకు తెలియజేయాలని సూచించారు. పురాతన విధానాలను మరిచి శాస్త్రీయ పద్ధతులను అవలంబించడమే రైతులకు మేలు చేస్తుందని, అందుకే ప్రతి రైతుకు ఈ సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డీలర్లు ప్రతి రోజు ఎరువులు నిల్వలు స్టాకు బోర్డులో వ్రాయాలని తెలిపారు. యూరియా వ్యవసాయానికి కాకుండా ఇతర పనులకు మళ్లిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని సమృద్ధిగా నిల్వలు ఉన్నాయని రైతులు అపోహపడొద్దని తెలిపారు. యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వినియోగించినా, కృత్రిమ కొరత సృష్టించినా, నిల్వలలో తేడా వచ్చినా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఎరువులపై రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాల కులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 8977741771 లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము నంబర్ 7893098307 నంబరు కు కాల్ చేసి రైతులు సమాచారం ఇవ్వాలని సూచించారు. రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం ఎరువులు, విత్తన దుకాణాలు తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో 371 ప్రయివేటు డీలర్ దుకాణాలు, 10 సహకార సంఘాల ఎరువుల దుకాణాలు ఉన్నాయని సహకార, వ్యవసాయ అధికారులు తనిఖీలు చేస్తూ ప్రతి రోజు స్టాకు నిల్వలు ఈ పాస్ లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 3120 ఎకరాల్లో వరి, 90 వేలకుపైగా ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని, ఆయా పంటలకు ఆగస్టు మాసం వరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరువుల దుకాణం యజమానులు దుకాణం ముందు తప్పనిసరిగా ఎరువుల నిల్వలపై బోర్డులను ఏర్పాటు చేయాలని ,అందరికీ తెలిసే విధంగా ఎరువుల వివరాలు



ప్రదర్శించాలని, ఏరోజుకారోజు ఎరువుల స్టాక్ వివరాలను అబోర్డుపై నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా ఎరువుల విషయంలో అక్రమాలకు పాటుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పీ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారి బాబు, సహకార అధికారి వాలియా నాయక్, మహదేవ పూర్ వ్యవసాయ శాఖ ఏడి శ్రీపాల్, కోరమండల్ జీఎం సర్జన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

# గోదావరి నదిలో తెలంగాణ నీటి వాటాను కాపాడుకుందాం

## - బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో

## ఆర్ట్స్ కళాశాల ముందు ధర్నా

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :** హనుమకొండ జిల్లా లోని యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ సైన్స్ బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో బనకచర్ల ప్రాజెక్టు, ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి దోపిడీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ కెసిఆర్ సారథ్యంలో నీళ్ళు, నిధులు, నియామకాలే ఎజెండాగా తెలంగాణ ఉద్యమం జరిగిందని, రాష్ట్రం సహకారమైన తర్వాత కెసిఆర్ సారథ్యంలో తెలంగాణప్రాంతం పచ్చని మణిహారంగా తయారైందని, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి నది నుండి 200 టీఎంసీలను అక్రమంగా తరలించే కుట్రలు చేస్తున్నారని, ఇంతపెద్ద కుట్ర జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కుట్రలను తిప్పికొట్టకుండా వారి అడుగులకు మడుగులు వత్తుతు కుట్రకోణానికి సహకరిస్తున్నారన్నారు. తెలంగాణ విద్యార్థి లోకం ఏకమై గోదావరి నది నుండి బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దోపిడీ చేసే 200టీఎంసీల నీళ్లను కాపాడుకోవాలని తెలిపారు. గోదావరి, కృష్ణ నదుల యాజమాన్య బోర్డులు, కేంద్ర జలసంఘం అనుమతుల్లేకుండా అపెక్స్ కౌన్సిల్లో చర్చలు జరగకుండా ప్రాజెక్ట్ నిర్మించారదని నిబంధనలు ఉన్న కానీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇవేవి లెక్కచేయకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ విద్యార్థి సమాజం మేల్కొని బనకచర్ల ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని అన్నారు. అంతేకాకుండా ఆనాడు




కాళేశ్వరం ప్రాజెక్టుకు నిర్మించొద్దు కేంద్రానికి లేఖ రాసిన చంద్రబాబు, బనకచర్ల పేరుతో తెలంగాణ ప్రాంత నీటిని దొంగతుకు తరలించే కుట్ర జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఇంత ఎత్తున అన్యాయం జరుగుతున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించకపోవడం సిగ్గుచేటు అని, బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణ నీటి వాటాను తరలించకపోతే తెలంగాణ ప్రాంతమంతా ప్రమాదంగామారే అవకాశం ఉందని, సాగునీరు, తాగు నీరు ఇబ్బందులు ఎదురవుతాయని, చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య జరిగిన ఒప్పందాన్ని బయట పెట్టాలని, రైతన్నకు నష్టం చేస్తే ఇక్కడ ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు, బనకచర్ల ఆపే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్స్ అరూరి రంజిత్, గంద్ర కోట రాకేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి, రాసూరి రాజేష్, మహీ, తదితరులు పాల్గొన్నారు.

---

# తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ సన్నాహక సమావేశం

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :** ఆగష్టు నెలలో 19-21తేదీలమధ్య, కాకతీయ విశ్వవిద్యాలయంలో తెలంగాణా సైన్సు కాంగ్రెస్ సమావేశ నిర్వహణ సన్నాహక సమావేశాలు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారు. వివిధ విభాగాల డీన్లు, సైన్సు విభాగాల టీచర్లు డీన్ అకాడమిక్ ఆడిట్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఎడ్‌సెట్ కార్యాలయంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తెలంగాణా సైన్సు కాంగ్రెస్ విజయవంతం కావటంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆచార్య బి. వెంకట్రామరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జి.హనుమంత్, ఆచార్య ఎం.శ్రీనివాస్, ఆచార్య ఎన్.రామనాద్ కిషన్, ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, డాక్టర్ ఎం.స్వర్ణలత, విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎస్. జగన్నాథస్వామి, ఆచార్య వి.రవీందర్, ఆచార్య సిహెచ్.సమ్మయ్య, ఆచార్య ఎన్.రామస్వామి, ఆచార్య ఈ.రాంరెడ్డి, ఆచార్య ఎస్.రాంరెడ్డి పాల్గొన్నారు.

---

# ఎర్త్ సైన్స్‌యూనివర్సిటీ ఇన్చార్జి రిజిస్ట్రార్‌గా ఆచార్య రామచంద్రం

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :**



కొత్తగా ఏర్పాటైన డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ", కొత్తగూడెంకు ఇంచార్జ్ రిజిస్ట్రార్‌గా కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామ చంద్రంను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నియామకాన్ని "డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ" ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ విన్నవంతో, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు, సహాయ రిజిస్ట్రార్ పంజాల శ్రీధర్ జారీచేశారు. ఆచార్య వి.రామచంద్రం 1991లో విశ్వవిద్యాలయంలో చేరారు. ఆయన అనేక పదవులు నిర్వహించారు. అదనపు పరిక్షల నియంత్రణాధికారిగా, విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారిగా, పొలిటికల్ సైన్స్ విభాగాధిపతిగా, పాఠ్య ప్రణాళిక కమిటీ అధ్యక్షుడుగా, దూరవిద్య కేంద్ర సంచాలకుడుగా, కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్‌గా, విద్యా కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆయన సైకాలజీ విభాగాధిపతిగా, జనవరి 31 నుంచి రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆచార్య రామచంద్రంకు 33సంవత్సరాల బోధనా, పరిశోధనా అనుభవం ఉంది. ఆయన నేతృత్వంలో 8 మంది పరిశోధకులు డాక్టరేట్, 4 మంది ఎం.ఫిల్ సాధించారు. 47సదస్సులు హాజరయ్యారు. 34పైగా పత్రాలు సమర్పించారు. ఆయన రచించిన 2 పుస్తకాలు ముద్రితమయ్యాయి. 31 పైగా పరిశోధన పత్రాలు ప్రచురితమయ్యాయి. ఆచార్య రామచంద్రం పొలిటికల్ సైన్స్, సైకాలజీ, విద్యా విభాగాల్లో డాక్టరేట్‌లను సాధించారు. ఆచార్య రామచంద్రం ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు చర్యలు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*వరంగల్ బ్యూరో ,22 జులై , ప్రభాత వార్త*




వరంగల్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాల్లో 4668 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ద్వారా 1472 మంది రైతులు లబ్ది పొందరని, 202425 సంవత్సరంలో 780 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ జరిగిందని, నిర్ధేశిత లక్ష ్యం మేరకు వెయ్యి ఎకరాలకు సాగు పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు, డ్రిప్‌కు డీడీలు కట్టించాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ ప్రణాళిక బద్ధంగా జరగాలని, కొరత సంబంధించి ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీహెచ్ఎస్ఓ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిసి ఓ నీరజ, డిఆర్డీఓ కౌసల్యాదేవి, వ్యవసాయ, ఉద్యనవనాల శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**శానిటేషన్ అంశాల పురోగతి పై సమీక్షా సమావేశం**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో శానిటేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని, ప్రతి వార్డులో ఇద్దరు జవాన్లు మాత్రమే విధులు నిర్వహించాలని, అంతకుమించి ఎక్కువమంది జవాన్లు ఉంటే వారిని ఇతర అవసరాల కోసం వినియోగించు కోవాలని సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ను నాలుగు సార్లు క్రమం తప్పకుండా వేసేలా చూడాలని, ప్రభుత్వ పారిశుద్ధ్య సిబ్బంది కి బదిలీ వర్కర్ గా అవకాశం లేదని, ఔట్సోర్సింగ్ సిబ్బంది ఎవరైనా అచేతన స్థితి లో ఉంటే వారి కుటుంబ సభ్యుల ఆమోదం మేరకు అధికారులు పరిశీలించి బదిలీ వర్కర్ గా అవకాశం కల్పిస్తారని ఈ సందర్భం గా కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ నరేందర్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న బాలాజీ నగర్ శ్రీ రేణుకాఎల్లమ్మదేవి పుష్పాలంకరణ

*జనగామ కల్చరల్, జూలై 22 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని బాలాజీనగర్ మూడో వార్డులో వెలిసిన శ్రీ రేణుకఎల్లమ్మ తల్లికి ఆషాడమాసం చివరి మంగళవారం సందర్భంగా అర్చకుడు మారుపాక శ్యాం ప్రసాద్ వేదమంత్రోచ్చరణల నడుమ పుష్పాభిషేకం భక్తులను ఆకట్టుకునే విధంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. తులసి, చామంతి, మల్లెలు, కనకాంబరాలు, రోజా, తామర,మొగలిరేకులు వంటి పూలు అమ్మవారికి సమర్పించి భక్తులు తన్మయత్వం చెందారు. ప్రకృతిమాత పులకరించి ఎలాంటి వైపరీత్యాలు తలెత్తకుండా అమ్మవారు కరుణిస్తారని పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని, ప్రతిఇంట సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. మహిళా భక్తులు బోనాలు, సారె సమర్పించారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

## రాజిరెడ్డి హత్యకేసులో నలుగురి రిమాండ్

**- ఏసీపీ పండరి చేతన్ నితిన్**

*బచ్చన్నపేట, జూలై 22 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలకేంద్రంలో జరిగిన రాజిరెడ్డి హత్య కేసులోని నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా హత్య చేసిన నిందితులను సీఐ అబ్బయ్య, స్థానిక ఎస్సై ఎస్.కె హమీద్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ పండరి చేతన్ నితిన్ మంగళవారం విలేకరుల సమావేశంలో నిందితుల అరెస్టును చూపించి వివరాలు తెలిపి వారిని రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల17న అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు బచ్చన్నపేట సెంటర్‌లో గత 25ఏళ్లుగా తిరుగుతున్న మతిస్థిమితంలేని పట్టణ బెగ్గర్‌వ్యక్తి రాజిరెడ్డిని హత్య చేశారు. తెల్లవారు జామున అందిన సమాచారం మేరకు వెంటనే బచ్చన్నపేట పోలీసు వారు సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్‌టీం, డాగ్స్ స్క్వాడ్‌లను పిలిపించి ఆధారాలు సేకరించామన్నారు. అదేవిధంగా టెక్నాలజీ, సిసి ఫుటేజీ ఆధారంగా ముద్దాయిలను ఏ1 గా బచ్చన్నపేటకు చెందిన పురాణం ఉమాసాగర్ ఆలియాస్ సన్నీ(21), ఏ2 గా బచ్చన్నపేటకు చెందిన కోరుబోతుల అరుణ్ వారినిగుర్తించి, వారికి సహకరించిన మరోఇద్దరు బచ్చన్నపేటకు చెందిన వారు ఏ3గా కోరుబోతుల రాజు, ఎ4 గా తంగళ్ళపల్లి విజయ్ లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విచారణలో గతకొన్ని రోజుల నుండి బచ్చన్నపేటలో మతిస్థిమితంలేని రాజిరెడ్డి అనే వ్యక్తి అప్పుడప్పుడు ఉమాసాగర్ అలియాస్ సన్నీ కిచెందిన పునుగుల బండి వద్ద గిరాకీఉన్న సమయంలో వెళ్ళి కస్టమర్స్ ముందే నిలబడి అతని అమ్మని చూస్తూ అసభ్యకరంగా దుర్భాషలాడేవాడని, అతని వల్ల గిరాకీ అంతరాయం కల్గుతుందని అతనిని ఎలాగైనా కొట్టి, హతమార్చలనే ఉద్దేశంతో ఏ2 కోరుబోతుల అరుణ్‌తో కలిసి ఈనెల 17న అర్ధరాత్రి రాజిరెడ్డిని హత్య చేశారన్నారు. మరోఇద్దరు ఏ3 కోరుబోతులరాజు, ఏ4 తంగళ్ళపల్లి విజయ్ హత్య చేసిన వారికి సహకరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా నిందితులు హత్యకు ఉపయోగించిన సిమెంట్‌ఇటుక, నేర స్థలం నుండి తప్పించుకోవడానికి కాల్చివేసిన షర్ట్ పిసులను, దాచిపెట్టిన ప్యాంటులను, ఒకస్కూటీ, ఒక బైక్ అన్నింటిని సీజ్ చేయడం జరిగిందన్నారు. కళ్లముందు ఎలాంటి నేరం జరిగినా కూడా నేరస్థులను తప్పించుటకు ప్రయత్నిస్తే హత్యకు సహకరించిన వారు కూడా కటకటాల పాలవుతారని, వారికి శిక్ష పడుతుందన్నారు. కేసును త్వరితగతిన చేధించినందుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎమ్.అబ్బయ్య, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్‌కే. హమీద్‌తో పాటు సిబ్బంది ఎన్.రాకేష్, టి.రామన్న, కె.అనిల్ కుమార్‌యాదవ్, కె.భాను చందర్, ఎస్.శ్రీనివాస్, డి.తిరుపతిరెడ్డి, బి.తిరుపతిలను ఏసీపీ ప్రత్యేకంగా అభినందించారు.



**వరంగల్ వార్త**

## పన్ను వసూళ్లలో నిరక్ష్యాన్ని వీడండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**రెవెన్యూ అధికారులతో పన్ను వసూళ్లపై సమీక్ష**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



పన్ను వసూళ్లలో నిరక్ష్యాన్ని విడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం బల్ది ప్రధాన కార్యాలయం లోని కమిషనర్ చాంబర్ లో పన్ను వసూళ్ల పురోగతిపై రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ ఐ ల వారిగా పన్ను వసూళ్ల పురోగతినీ సమీక్షి ంచి మాట్లాడుతూ అనుకున్న స్థాయిలో పన్ను వసూళ్లు జరగడంలేదని గత సమావేశం తో పోల్చితే పన్ను వసూళ్లలో పురోగతి కనిపించడం లేదని ఆర్ ఐ ల వారిగా ఇప్పటి వరకు చేసిన పన్ను వసూళ్ల శాతం తో పాటు పి టి ఐ వసూళ్లను కమిషనర్ సమీక్షి ంచి వసూళ్ల తీరు పై అసహనం వ్యక్తం చేశారు రెవెన్యూ అధికారులు (ఆర్ ఓ)లు క్షేత్రస్థాయిలో పర్యటించి పన్ను వసూళ్ల వృద్ధి ఎందుకు జరగడం లేదో పరిశీలించాలన్నారు బిల్ కలెక్టర్లు కేవలం పన్ను వసూళ్ల కోసం మాత్రమే పని చేస్తున్నారని అయినప్పటికి పన్ను వసూళ్లలో అనుకున్న స్థాయిలో పురోగతి కనిపించడం లేదని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్ పన్నుల అధికారి రామకృష్ణ ఆర్ ఓ లు షహజాది బేగం యూసుఫోద్దీన్ శ్రీనివాస్ ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

**- ఎంఈవో మడిపల్లి ఐలయ్య**

*నర్మెట, జూలై 22 ప్రభాతవార్త :*



విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ అధ్యక్షుడు మోడీ రవి నాయక్ అన్నారు. వెల్దండ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాతలు అమృత మోనిక అందించిన 210నోటు పుస్తకాలను మంగళవారం అందించిన సందర్భంగా వారు మాట్లాడారు . విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు, క్రీడలతో పాటు అన్నిరంగాలలో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా జనగామ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్‌తో పాటు వార్షిక పరీక్షల ఫీజులు చెల్లిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అంజిరెడ్డి, ఉపాధ్యాయ శామ్యూల్ ఆనంద్, తిరుమల్ రెడ్డి, కృష్ణమూర్తి, బాల సిద్ధులు, రమేష్, మాధవి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యుఎస్‌పీసీ దశలవారీ పోరాటం జయప్రదం చేయండి

**- యుఎస్‌పీసీ జిల్లానాయకుల పిలుపు**

*జనగామ టౌన్, జూలై 22 ప్రభాతవార్త :*

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జనగామ జిల్లాలో దశలవారి పోరాటాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యుఎస్‌పీసీ నాయకులు పి.చంద్రశేఖర్‌రావు, నాగుల రాజు, ఇప్ప రాంరెడ్డి, సత్తయ్య అధ్యక్షులు గా వ్యవరించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 19నెలలు గడుస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, పిఆర్సి నివేదికను వెలువరించి వెంటనే పిఆర్సి ప్రకటించాలని, ఉపాధ్యాయుల పధోన్నతులు, బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని, అన్నిరకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, 5571 పీఎస్ హెచ్‌ఎం పోస్టులు ప్రకటించాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలని, జీవో నెంబర్ 25ను సవరించాలని, ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు, 40మంది పిల్లలు దాటితే 5గురు టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న 5డిఏలలో కనీసం 2ఇవ్వాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, రెసిడెన్షియల్



పాఠశాలల టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మెకాలపు వేతనం ఇవ్వాలని, బేసిక్ పే ప్రకటించాలని, మోడల్ స్కూల్ టీచర్ 010హెడ్ కింద జీతాలు ఇవ్వాలన్నారు. కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమినరేషన్స్ ఇవ్వాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పీసీ) జనగామ జిల్లా ఆధ్వర్యంలో దశలవారి పోరాటానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర నాయకులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు దశల పోరాటాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఉపాధ్యాయులు తమ సమస్యల విషయంలో కదలాలని కోరారు.

**– దశలవారిగా పోరాటం..:**

మొదటి దశగా ఈనెల 23, 24 తేదీలలో మండలకేంద్రాల్లో ముఖ్యమంత్రికి తహశీల్దార్ల ద్వారా మెమొరండం సమర్పించడం జరుగుతుందన్నారు. రెండవ దశలో ఆగస్టు 1న జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే మూడవ దశలో భాగంగా ఆగస్టు 23న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ మూడు దశల పోరాటంలో జిల్లాలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ మిత్రులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మన సమస్యలకు పరిష్కారం సాధించుకోవడానికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుఎస్‌పీసీ జిల్లా నాయకులు మదూరి వెంకటేష్, శ్రీనివాస రావు, శాడ రవి, చొక్కయ్య, శ్రీనివాసులు, అఫ్సర్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికల వద్ద హరితహారం



*బచ్చన్నపేట, జూలై 22 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలో వివిధ గ్రామాలలోని రైతువేదికల వద్ద హరితహారం కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవసాయ శాఖ మండల అధికారి విధ్యాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలో అన్ని రైతు వేదికలవద్ద జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాలతో హరితహారం ప్రోగ్రాంలో భాగంగా అన్ని రైతు వేదికలవద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించనున్నది. అందులో భాగంగా రైతు వేదికలలో అక్కడి వ్యవసాయ విస్తరణ అధికారి ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి హరిక, రైతులు, పాల్గొన్నారు.

## హానర్ ఆఫ్ డాక్టరేట్ అవార్డును అందుకున్న శారజీపేట వాసి

*.ఆలేరు జులై 22 ప్రభాతవార్త*



య్తూఎస్ యూనివర్సిటీ ద్వారా హానర్ ఆఫ్ డాక్టరేట్ అవార్డును ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన చిలుకు స్వామి అందుకున్నారు. రైల్వేలో సికింద్రాబాద్ డివిజన్లో ట్రాక్మెన్ గా జాబ్ చేస్తూ సెక్యూర్స్ ప్రెసిడెంట్గా ఎన్నికై సోషల్ సర్వీసులో సేవల గాను గ్రామంలో 2006 సంవత్సరంలో మిత్రా యువజన సంఘం స్థాపించి ఎయిడ్స్, శ్రమదానం, రక్తదానం, రక్తదాన శిబిరాలు పలు సేవ కార్యక్రమాలను గుర్తించి డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డు ఇన్ 2025 యూఎస్ యూనివర్సిటీ ద్వారా హానర్ ఆఫ్ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. ఈ అవార్డు రావడం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు,పి ఏ సీ ఎస్ డైరెక్టర్ చిలుక కిష్టయ్య, గ్రామస్తులు, హర్షాన్ని వ్యక్తం చేశారు

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం

*యాదగిరిగుట్ట, జూలై 22 ప్రభాతవార్త*

స్థానిక సమస్యలపై నిలదీసి పోరాటాలు చేయాలని, అన్ని స్థానాలలో



బిజెపి పోటీ చేసి స్థానిక సంస్థల ఎన్నికల విజయం సాధించాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఇక్కడి సన్నిధి హోటల్ లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో మాట్లాడుతు రాష్టంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో యాదాద్రి జిల్లా అధిక స్థానాలు విజయకేతనం ఎగరవేయాలని స్థానిక సమస్యలపై ఉద్యమబాట పట్టాలని మండల పరిధిలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలపై నిరసన నిర్వహించాలని జిల్లా లో అన్ని స్థానిక ఎన్నికలలో విజయం సాధించాల ని పిలుపు నిచ్చారు. స్థానిక ఎన్నికల సంస్థలు జిల్లా ప్రభారీ చాడా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల విజయం సాధించే విధంగా ప్రతీ మండల కేంద్రంలో వర్క్ షాప్ నిర్ణహించాలని, రాష్ట్ర పార్టీ ఇచ్చే కార్యక్రమలతో ప్రజలలోకి వెళ్ళా లని, స్థానికంగా బీజేపీ పార్టీ బలపడితేనే ముందుకు పోతుందని, పార్టీ విజయం కోసం ప్రతీ కార్యకర్త ఒక సైనికులుగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నిక జిల్లా కన్వీనర్ పాశం భాస్కర్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య ,యాదగిరిగుట్ట పట్టణ, మండల అధ్యక్షులు కర్రె ప్రవీణ్, గుంటిపల్లి మహేశ్వరి సత్యన్నారాయణ, రాష్ట్ర జిల్లా నాయకులు రచ్చ శ్రీనివాస్, వేముల అశోక్ , పడమటి జగన్మోహన్ రెడ్డి,చందా మహేందర్ గుప్తా, చందుపట్ల వెంకటేశ్వర రావు, బోయపల్లి గోపాల్ రెడ్డి, జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, పన్నల చంద్రశేఖర్ రెడ్డి, కొప్పుల యాదిరెడ్డి, యటపెంటయ్య సోమనర్సయ్య ,ఇంద్ర రెడ్డి, డి. ఎల్. ఎన్. గౌడ్, పక్కిర్ రాజేందర్ రెడ్డి, కిషన్ నాయక్, పట్నం కపిల్, బుగ్గ దేవేందర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు, పాల్గొన్నారు.

# జనగామ వార్త

## కొయ్యడ మల్లేశ్‌కు ముచర్ల సత్తన్న పురస్కారం



*రఘునాథపల్లి, జూలై 22 ప్రభాతవార్త :*

హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క చేతులమీదుగా “ ముచ్చర్ల సత్తన్న” అవార్డును రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్‌కు అందించారు. ముచర్ల సత్తన్న పంచాయతీపాట ఆవిష్కరణతోపాటు రాష్ట్రంలో ఆరు గ్రామాల పంచాయతీ సర్పంచ్‌లకు పురస్కరాలు అందించారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆర్థికంగా నష్టపోకుండా నిస్వార్ధంగా పోటీ చేసి గెలవాలని వక్తలు తెలిపారు. ఈసందర్భంగా కొయ్యడ మల్లేష్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా ఊరికి ప్రజాసేవ చేయడానికి సహకరించిన గ్రామస్తులకు, యువకులకు, అలాగే 5సంవత్సరాలు సర్పంచ్‌గా తన బాధ్యతలు విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించిన జిల్లా, మండల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, తన సేవలను గుర్తించి మాజీ మంత్రి ముచ్చర్ల సత్తన్న పురస్కారం అందించిన పృధ్వీరాజ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిబద్ధతతో, ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజాసేవ లక్ష్యంగా తనదైన శైలిలో సామాజిక సేవ చేసినందుకు గ్రామ పేరును రాష్ట్ర స్థాయికి తీసుకు వెళ్లిన కొయ్యడ మల్లేష్‌ని గ్రామస్థులు పెద్దఎత్తున అభినందనలు తెలిపారు.

## సిద్దిపేట కార్మికసభను విజయవంతం చేయాలి



*రఘునాథపల్లి, జూలై 22 ప్రభాతవార్త :*

అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 28 తేదీన సిద్దిపేటలో జరిగే భారీ బహిరంగ సభలో విజయవంతం చేయాలని బిఎస్ఎస్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రాస మల్ల కొమురయ్య మంగళవారం మండలకేంద్రంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 28న రాష్ట్ర వ్యాప్తంగా 14రంగాల కార్మికులు పనులు మొత్తం బంద్ పెట్టాలని, సిద్దిపేట భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కడారి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు మడికంటి సోమన్న, సమైక్య పెయింటర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఎడ్ల యాకస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ యాదగిరి, మాజీ మండల అధ్యక్షులు కందుల గణేష్, మండల ప్రచార కార్యదర్శి సింగపురం బిక్షపతి, మండల ప్రచార కార్యదర్శ దామెర అబ్బయ్య, మండల కార్యదర్శి మేకల యాదగిరి, మేకల గట్టు గ్రామ అధ్యక్షులు మన్యం చంద్రయ్య, తూడి రామచందర్, కార్పెంటర్ అసోసియేషన్ మండల కార్యదర్శి బతోజ్ నరసింహచారి, గుడిపాటి ఐలయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## నేడు విద్యార్థులకు ఉచితంగా బూట్ల పంపిణీ

*రాజపేట జూలై 22 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులందరికీ బుధవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చే ఉచితంగా బూట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎంఈఓ చందా రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోని సుమారు 2300 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని రాజాపేటలో చేపడుతున్నట్లు చెప్పారు.

## చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుదాం

నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త



మొక్కలు నాటి భవిష్యత్తు కాలంలో వాతావరణ కలుష్య నివారణకు తోడ్పాటు అందించి భవిష్యత్ కాలానికి నాంది కావాలని కమ్మపెల్లి పంచాయతీ కార్యదర్శి మహేష్ పిలుపునిచ్చారు. నర్సంపేట మండలంలోని కమ్మపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వనమహోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి అనంతరం మహేష్ పాల్గొని మాట్లాడుతూ చెట్లు మానవ మనుగడను కాపాడుతాయన్నారు. పెరుగుతున్న కాలుష్య నివారణకు ఎక్కువ సంఖ్యలో చెట్లు పెంచడంతో కాలుష్య నివారణతో పాటు పంటలు పండుటకు వర్షములు ఇస్తాయన్నారు. అడుగంటిన నీటి జలాలకు వనమహోత్సవంతో వర్షాలు పడి నీటి జలాలు పెరుగుతాయన్నారు. నాటిన మొక్కలను ప్రతి ఒక్కరు బాధ్యతగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్కె.సర్దార్, కారోబార్లు జన్ను శ్రీనివాస్, అంకుష్, ఉపాధ్యాయులు కొంగర కవిత, బి.రమాదేవి, సిఆర్పి దూపటి చంద్రమౌళి విద్యార్థులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రం అందజేయాలి

**-ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్**

నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త



బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ఎంపికైన విద్యార్థులకు నియామకం అందజేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. వరంగల్ జిల్లా పరిధిలో షెడ్యూల్ క్యాస్ట్ గిరిజన విద్యార్థులు గత నెల క్రితం జిల్లాలోని వివిధ ప్రైవేటు పాఠశాలలో ఒకటో తరగతి, ఐదవ తరగతిలో బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ఎంపికైన విద్యార్థుల ధృవ పత్రాల పరిశీలన చేసిన అనంతరం నియామక పత్రం అందించాల్సిందే అధికారులు గత 15 రోజులు నుండి విద్యార్థులకు పత్రాలు అందజేయకపోవడంతో ఎంపికైన విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని, కాబట్టి సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా ఎంపికైన షెడ్యూల్ క్యాస్ట్ గిరిజన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేసిన వారిని ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మమత, కావ్య, శ్రీభవిత, సుకన్య, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

నెక్కొండ, జులై 22, ప్రభాతవార్త

మొక్కలను విరివిగా నాటి పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని అప్పాలరావుపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సుధాకర్ అన్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, పేరెంట్స్ విద్యార్థులతో కలిసి వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శోభారాణి, సూరజ్, శ్రీనివాసచారి, అంగన్వాడీ టీచర్లు మహేశ్వరి, సుజాత, ఆయాలు, రమాదేవి, వెంకటలక్ష్మి, పేరెంట్స్ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## పద్య పఠన పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

నల్లబెల్లి, జులై 22, ప్రభాతవార్త



మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి సందర్భంగా స్థానిక నల్లబెల్లి మండలంలో పద్య పఠ పోటీలు నిర్వహించారు. ఈ పద్య పఠన పోటీలలో స్థానిక జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి పిల్లి అభిరాం మండల స్థాయిలో తృతీయ స్థాయం కైవసం చేసుకున్నాడు. అలాగే ఆగస్టు 3న జరిగే సిల్లా స్థాయి పద్య పఠల పోటీల్లో పాల్గొనుటకు అవకాశం లభించినందుకు మేడపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.కృష్ణమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఏ.శ్రీనివాస్, డీ, ఖీర్య, ఎం.కుమారస్వామి, ఎ.అనంతగిరి, బీ.సోను, జీ.వాల్య, కే.కృష్ణమూర్తి, బీ.మోహన్‌లాల్, అనురాధ జీ.రవీందర్; పీడీ మహిపాల్, దీక్షిత్, సీఆర్‌పీలు తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## కుమారుడి జ్ఞాపకార్థం హెల్మెట్లపంపిణి

చెన్నారావుపేట, జులై 22, ప్రభాతవార్త



తన కుమారిడి లాగా మరొకరికి అలా జరుగకూడదని కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రులు యువకులకు హెల్మెట్లు అందించి ఆదర్శంగా నిలిచిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నెలకొంది ఆరెల్లి రోహిత్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా రోహిత్ 18వ పుట్టిన రోజు వేడుకలు మంగళవారం జరిగాయి కుమారుడి జ్ఞాపకార్థం తండ్రి ఆరెల్లి శ్యామ్ సుందర్ హెల్మెట్లు పంపిణి చేశారు. కాగా నాడు తన కుమారుడు హెల్మెట్ ధరిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇలానే నేటి యువకులు హెల్మెట్ ధరించి ప్రయాణించడం ఎంతో మంచిదన్నారు.

## హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నె**

చెన్నారావుపేట, జులై 22, ప్రభాతవార్త



ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న అన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కోనాపురం గ్రామంలో క్లస్టర్ ఇంచార్జి తూటి శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రజలకు కొత్త పెన్షన్లు మంజూరి కాలేదని, మహిళలకు 2500 రావడం లేదని, పెళ్లి అయిన వారికి తులం బంగారం ఇవ్వడం లేదన్నారు. సకాలంలో రైతులకు బోనస్ డబ్బులు రావడం లేదన్నారు. దీనిపై ప్రజలు ఆలోచించాల్సిన సమయం వచ్చిందన్నారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షులుగా ఈందూరి నర్సింరెడ్డి, అధ్యక్షులుగా చిలువేరు నగేష్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## బీఆర్ఎస్ మండల యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త



బీఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గురిజాల గ్రామం నుండి ఎన్నికైన మాజీ ఉపసర్పంచ్ మంచిక హరీష్‌కి అధికార ప్రతినిధిగా ఎన్నికైన బుస శ్రీశైలంకి యూత్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సంగెం శ్రీకాంత్‌కి యూత్ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన గజ్జి శ్రీరాంకు గురిజాల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**-ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ మల్లం నవీన్**

నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో 2025-26 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ మల్లం నవీన్ మంగళవారం ఒక ప్రకటణలో తెలిపారు. బొటనీ, కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్, డైరి సైన్స్, క్రాప్ ప్రొడక్షన్ హిస్టరీ సబ్జెకులలో ఒక్కొక్క గెస్ట్ ఫ్యాకల్టీ ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. పీజీలో ఓసీ, బీసీలకు 55 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులు ఉండాలని, పీహెచ్‌డీ, నెట్, సెట్, స్టేట్ వంటి అదనపు అర్హతలు ఉండి బోధన అనుభవం కల వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడాటా, ధ్రువ పత్రాలతో కళాశాలలో 24-07-2025, 4.30 వరకు సమర్పించాలని తెలిపారు.

## నేషనల్ ఎగ్జిక్యూటీవ్ సమావేశానికి గోకా రామస్వామి

నర్సంపేట, జులై 22, ప్రభాతవార్త



జులై 19న న్యూడిల్లీలోని నోయిడాలో జరిగిన నేషనల్ ఎగ్జిక్యూటీవ్ సమావేశం(సీయూసీఐఏ) నకు నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గోకా రామస్వామి అధ్యక్షులుగా పాల్గొన్నారు. యూనెస్కో క్లబ్, అసోసియేషన్ ఆఫ్ ఇండియాల ఆధ్వర్యంలో పలు సమస్యలు చర్చించారు. నేషనల్ జనరల్ సెక్రటరీ యోగేష్, కుల శ్రేష్ట ట్రెజరర్ రాజేష్, కుల శ్రేష్ట ఆగ్రా, గోపాల్, లాల్ రాజస్థాన్, సుమన్, శర్మ, పంజాబ్, మమీబా, ఛత్తీస్‌ఘర్, ఫిరోజ్‌ఖాన్, మధ్యప్రదేశ్, రాజగోవింద్‌లు తెలంగాణ నుండి పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, జులై 22, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ గ్రామ శివారు కొత్తపల్లిలో బాదిత కుటుంబానికి దాతలు అండగా నిలిచారు. కొత్తపల్లికి చెందిన అర్ష సునిత మహేందర్ దంపతుల కుమారుడు అర్ష అనుదీప్ ఇటీవలే అకస్మాత్తుగా మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా ఈ ఘటన పట్ల స్థానికులు విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తనవంతు బాధ్యగా గ్రామస్థులు 18వేలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.

# నివాసయోగ్యమైన భూగోళ పరిరక్షణపై వ్యాసరచన పోటీలు

భూపాలపల్లి, జూలై 22, ప్రభాతవార్త

మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, ప్రజల సైంటిస్ట్, మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం పదవ వర్ధంతిని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లాలోని ఎనిమిదవ తరగతి చదువుతున్న అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులకు శ్రీభీ భూపాలపల్లి నందు ఈరోజు నివాసయోగ్యమైన భూగోళ పరిరక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి మండల విద్యాశాఖ అధికారి అజ్మీర దేవా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భూగోళము వాతావరణ పరిస్థితులు మానవ నివాసయోగ్యం లేకుండా పెను మార్పులకు గురవుతున్నదని విద్యార్థులు ప్రతి ఒక్కరు సేంద్రియ విధానంలో వ్యవసాయం ఎలా చేయాలి, ప్లాస్టిక్ ని పూర్తిగా నిర్మూలించడానికి తగు చర్యలు తీసుకునే విధంగా తల్లిదండ్రులను మీరు చదివిన విషయాలను తెలియజేయాలని కోరినారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ కృప్రసన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా ప్రతి ఇంట్లో రెండు చెట్లు నాటి వాతావరణ సమతుల్యతను కాపాడాలని, కర్బన ఉద్గారాలను తగ్గించే విధంగా కృషి చేయాలని, సౌర విద్యుత్తును తయారీలో విద్యార్థులు పోటీ పడాలని, కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రభుత్వ రవాణా సాధనాలను వినియోగించుకోవాలని అన్నారు. ప్రజలు ఐక్యంగా ఉండాలని సామాజికంగా ఆర్థికంగా బలంగా ఉండాలని ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను గుర్తెరిగి దేశాభివృద్ధికి పాటుపడాలని లీడ్ గ్లోబల్ ఫౌండేషన్ కన్వీనర్ కుసుమ కృష్ణమోహన్ ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం బహుమతులు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి మహమ్మద్ ఉమ్మెయుజుమ్మా సన్ వ్యాలి హై స్కూల్ భూపాలపల్లి ద్వితీయ బహుమతి జే. ప్రశాంత మాధురిమ బాలాజీ ఇంటిగ్రేటెడ్ పాఠశాల భూపాలపల్లి తృతీయ బహుమతి బి రియా మన్విత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి. విజేతలైన విద్యార్థులకు డాక్టర్ అబ్దుల్ కలాం గారి వర్ధంతి నాడు బాలవికాస, ఫాతిమా నగర్, కాజీపేట లో జరిగే ప్రభుత్వ కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు !! బహుమతులు తెలంగాణ రాష్ట్ర మంత్రులు, కలెక్టర్లు, అతిథులచే అందజేయబడతాయని , భూపాలపల్లి జిల్లా లీడ్ గ్లోబల్ ఫౌండేషన్ సమన్వయకర్త కుసుమ కృష్ణమోహన్ వెల్లడించారు. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గండ్ర అహంకారపూరిత వైఖరి మానుకోవాలి

**జర్నలిస్టులకు బహిరంగ**

**క్షమాపణ చెప్పాలి**

**భూపాలపల్లి జిల్లా**

**బీజేపీ అధ్యక్షుడు నిషేధర్ రెడ్డి**

రేగొండ జూలై 22 ప్రభాతవార్త :

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తన అహంకార పూరిత ప్రభుత్వ వైఖరిని మానుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిషేధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ఏడు నూతల నిషేధర్ రెడ్డి మాట్లాడారు. రెండు రోజుల క్రితం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జీతభత్యాలు లేకుండా వ్యయప్రాసలకు ఓర్చుకొని ప్రజల శ్రేయస్సు కోసం నిస్వార్ధంగా సేవలందించే వారే జర్నలిస్టులని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచిన జర్నలిస్టుల పట్ల కనీస గౌరవం లేకుండా, తాను ఎమ్మెల్యే అన్న విషయాన్ని మరిచి మాట్లాడటం పదవిని సైతం కించ పరచడమే అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఎమ్మెల్యే గండ్రకు నియోజక వర్గంలో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని అది స్థానిక సంస్థల్లో బహిర్గతం అవుతుందని భవిష్యత్ చెప్పారు. జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణామాలకు గురవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తిరుపతి రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శివ కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్, బూత్ అధ్యక్షుడు చల్ల విక్రమ్, అంబటి రాజ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు క్షమాపణ చెప్పాలి

భూపాలపల్లి, జూలై 22, ప్రభాతవార్త

పాత్రికేయుల పట్ల అనుచితంగా వ్యవహరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బే షరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ దుమ్ము వెంకటేశ్వర్లు, ఎమ్మెస్పీ జిల్లా ఇంచార్జ్ రుద్రారపు రామచంద్ర మాదిగ, జిల్లా కో కన్వీనర్ అంబాల చంద్రమౌళి మాదిగ డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గ కేంద్రంలో పాత్రికేయులను ప్రెస్ మీట్ కు పిలిచి మాట్లాడుతున్న క్రమంలో పాత్రికేయులు నియోజకవర్గ అభివృద్ధి పై కొన్ని ప్రశ్నలు వేయగా వారికి సమాధానం చెప్పకపోగా వారి పట్ల దురుసుగా మాట్లాడుతూ మీ ఇష్టం వచ్చింది రాసుకోండి మీరు ఏం చేస్తారో చేసుకోండి నేను ఎమ్మెల్యే ను ఇక్కడ నేను ఏది చెబితే అదే జరగాలి అదే వ్రాయాలి కానీ మీరు పిచ్చి పిచ్చి రాతలు రాస్తూ నీ ఇష్టం వచ్చినట్లు చేస్తే జాగ్రత్త అని వార్నింగ్ ఇస్తూ హెచ్చరికలు చేసిన ఎమ్మెల్యే గారు పాత్రికేయ మిత్రులను అందరిని పిలిచి వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలి అంతేకాకుండా ఈ విషయం పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంటే పాత్రికేయ మిత్రులు పట్ల దురుసుగా మాట్లాడడం పై సమీక్ష ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకొని ఎమ్మెల్యే ని చూడకుండా పార్టీ నుండి సస్పెండ్ చేయాలని వెంకటేశ్వర్లు మాదిగ రామచంద్ర మాదిగలు తెలియజేశారు ఎమ్మెల్యే పాత్రికేయ మిత్రులకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఎమ్మార్పీఎస్ ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. అంతేకాకుండా కొన్ని కొన్ని సందర్భాలలో నియోజకవర్గంలోని దళిత గిరిజనుల పట్ల అనవసరంగా నోరు పారేసుకుంటున్న ఎమ్మెల్యే ఇకనైనా మీ బుద్ధి మార్చుకోకపోతే ఎస్సీ ఎస్టీ బీసీ దళిత గిరిజనుల ఆగ్రహానికి గురికాక తప్పదని తగు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లి బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులునోముల శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు గాజుల బిక్షపతి మాదిగ ఎం ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జ్ అంతడుపుల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మంద తిరుపతి మాదిగ ఎం వై ఎస్ జిల్లా అధ్యక్షులు రేణికుంట్ల రవి మాదిగ ఎమ్మెస్ వి భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు పంచిక కుమారస్వామి యాదవ్ విహెచ్పిఎస్ జిల్లా నాయకులు మెరుపుల అశోక్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పెరుక బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**మండల అధ్యక్షుడు అల్లం రవీందర్**

చిట్యాల, జూలై 22 ప్రభాతవార్త:



మండల కేంద్ర శివారు వెంకట్రావుపల్లి (సి) కి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కనకం తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పరామర్శించి, ఓదార్చారు. అనంత రం మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో సేకరించిన రూ 26 వేల ఆర్థిక సహాయంతో పాటు 50 కిలో ల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ మాట్లాడుతూ కనకం తిరుపతి మృతి పార్టీకి తీరని లోటనీ అన్నారు. పార్టీలో నమ్మకమైన కార్యకర్తగా గుర్తించబడినట్లు చెప్పారు. పార్టీ మృతుడి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చా రు. తిరుపతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ గౌడ్, యూత్ మండలాధ్యక్షుడు తౌ టం నవీన్, సీనియర్ నాయకులు బైరం భద్రయ్య, పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, చాకలి రవి, తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి పట్టణ,రూరల్ ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం

భూపాలపల్లి రూరల్, జూలై 22, ప్రభాతవార్త :

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో మంగళవారం ఆర్యవైశ్య సంఘం పట్టణ మరియు రూరల్ కమిటీల ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు శిరూప అనిల్, అయిత రమేష్ హాజరై నూతన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ అధ్యక్షుడిగా దొడ్డ రాజు, ప్రధాన కార్యదర్శి పల్లెల రవికుమార్, కోశాధికారి మామిడి శెట్టి రంజిత్ కుమార్, పట్టణ మహిళ అధ్యక్షురాలు రేగురి శారద, ప్రధాన కార్యదర్శి పడకంటి గంగాభవాని, కోశాధికారి పల్లెల సౌజన్య,రూరల్ అధ్యక్షుడిగా శిరూప లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షుడు నాగిండ్ల ధనంజయ,ప్రధాన కార్యదర్శి తొడుపునూరి వెంకటేష్, కోశాధికారి శివనాత్రి శ్రీనివాస్, రూరల్ మహిళ అధ్యక్షురాలు తొడుపునూరి స్వప్న, ప్రధాన కార్యదర్శి శిరుప సింధు , కోశాధికారి ఐత వరలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పట్టణ మరియు రూరల్ అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘానికి తమ వంతు కృషి నిర్విరామంగా చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు రూరల్ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నూతన రేషన్‌కార్డులతో నిరుపేదలకు న్యాయం

**-ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు లబ్ధి**

**-మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్ టౌన్,ప్రభాతవార్త:*



దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విధంగా అభివృద్ధి కార్యక్రమాలతోపాటు తెల్ల రేషన్‌కార్డులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిందని దీంతో రాష్ట్రంలోని నిరుపేదలందరికి లబ్ధిచేకూరనుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం స్థానిక



క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 4వేల తెల్ల రేషన్‌కార్డుల రాగా అందులో 1500కొత్తవి కాగా 2500చేర్పులు మార్పులకు చెందినవన్నారు. ఈ నెల 25 నుండి ఆగస్టు 10వరకు అన్ని గ్రామాల్లో లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పాలన సాగించి ఒక్క రేషన్‌కార్డును కూడా ఇవ్వలేకపోయిదని, ప్రజలు రేషన్‌కార్డులతో పాటు పలు సంక్షేమ పథకాల అమలుకై అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగారని మండిపడ్డారు. గడిచిన పది సంవత్సరాల్లో బడుగు బలహీన వర్గాల ప్రజలను గాలికొదిలేసి స్వలాభమే ధ్యేయంగా బిఆర్ఎస్ నాయకులు పనిచేశారని ధ్వజమెత్తారు. ఇటీవల రాష్ట్రం నుండి ఆరుగురు మంత్రులు వచ్చి నియోజకవర్గంలో 400కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని త్వరలో అవి పూర్తి అవుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సన్నబియ్యంతో పాటు రైతుపండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలను దశలవారిగా అమలుచేస్తున్నామని ఎన్నికల్లో ఇవ్వని హామిలను కూడా అమలు చేస్తున్నామని బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తమతమ గ్రామాల్లో ఓటుబ్యాంకు ద్వారా మహిళా శక్తి చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రాజేశ్వర్‌రావు, ఎంపిడివో, నాయకులు రాంరెడ్డి, బెల్లంకొండ శ్రీనివాస్, రవి, వెంకన్న, స్వర్ణ, భూక్య లక్ష్మి, దేవి, విజయలక్ష్మి, ఆర్.ఐలు, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## దాశరథి పోరాటం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి

**-ఘనంగా దాశరథి శతజయంతి వేడుకలు**

**-డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు కమలాకర్**

*చిన్నగూడూరు,జూలై22,ప్రభాతవార్త:*



దాశరథి పురిటిగడ్డలో అతని శతజయంతి సందర్భంగా రాజకీయాలకు అతీతంగా చిన్నగూడూరు మండలకేంద్రంలోని దాశరథి విగ్రహానికి పూలమాల వేసి దాశరథిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ దాశరథి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాశరథి పోరాట పటిమను వివరించారు. ఈ సందర్భంగా వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సంపత్‌కుమార్, అభివృద్ధి అధికారి యాకయ్య, సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, వల్లూరి కృష్ణారెడ్డి, మోహన్, సందీప్ రాజు, చిత్తారి సోమన్న, దాశరథి అభిమానులు పాల్గొన్నారు. ఈ మేరకు జిల్లా సాంస్కృతిక కళాకారులు, గ్రామ దాశరథి కళాబృందం చేత దాశరథి రాసిన పాటలను పాడుతూ దాశరథిని మరోసారి స్మరించుకున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై22,ప్రభాతవార్త:*



వర్షాకాల సీజన్ సమీపించిన సందర్భంగా సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో దుంప సిద్దు అనే బాలునికి డెంగ్యూ వ్యాది సోకడంతో కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో చెత్తచెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరం వచ్చిన వారిని వెంటనే ఆన్‌సెంటర్‌కు పంపించి మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేయించాలన్నారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయాలన్నారు. 72మందిని పరిక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దీన దయవతి, అశ్విని, ఆశాలు కళావతి, విజయ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అంతర్‌జిల్లా దొంగ అరెస్ట్

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై22,ప్రభాతవార్త:*

అంతర్‌జిల్లా దొంగను మంగళవారం టౌన్ పోలీస్‌లు అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 3లక్షల విలువైన రెండు ఆటోలను స్వాదీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితె టౌన్ ఎస్సై అశోక్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా వారిని చూసి పారిపోతున్న వ్యక్తిని పట్టుకొని విచారించగా అతడు కొత్తూరు గ్రామం తాట్యతండాకు చెందిన బాదావత్ గాంధీ ఈ నెల 16న హెచ్.పి గ్యాస్ గోదాం ముందు పార్కింగ్ చేసిన ఆటోను దొంగలించి బూర్గంపాడులో బొమ్మిడి సతీష్ అనే అతనికి విక్రయించాడు. మరుసటి రోజు రాత్రి తొర్రూరు బస్టాండ్ వద్ద ఆటోను దొంగలించి వేలూరుకు చెందిన నాగేష్‌కు విక్రయించాడన్నారు. గతంలో ఇతను మహబూబాబాద్, కురవి, మేడిపల్లి, ఘట్కేసర్, ఉప్పల్ ప్రాంతాల్లో పలు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. అతనితో పాటు సొత్తును కొన్న ఇద్దరి వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## మానుకోట మండల ఫొటోగ్రాఫర్స్ కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్ టౌన్,జూలై22,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ మండల ఫొటోగ్రాఫర్స్ కమిటీకి మంగళవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో షేక్ షరీఫ్, చిర్రగోని వంశీ, నాళ్లం రఘుపతిలతో ఒక ప్యానల్, పత్తి వెంకన్న, నెరేళ్ల వేమన, ఎం.డి మునీర్‌లతో మరోక పానెల్‌లు పోటీ పడ్డాయి. మండలంలో 177ఓట్లు పోలవగా అందులో షరీఫ్ ప్యానెల్‌కు 127ఓట్లు రాగా పత్తి వెంకన్న ప్యానెల్‌కు 47ఓట్లు రావడంతో 80ఓట్ల మెజారిటితో షేక్ షరీఫ్ ప్యానెల్ విజయ దుందుభి మోగించింది. ఈ సందర్భంగా నూతన కమిటీ బాధ్యులు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ల అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామన్నారు. తమను గెలిపించిన ఫొటోగ్రాఫర్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీకి జిల్లా అధ్యక్షుడు తోట సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు దుంపెటి లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు తోట సుభాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేస సందీప్, జిల్లా కోశాధికారి కడుదుల రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ షేక్ ఫక్రుద్దిన్‌లతో పాటు ఫొటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

## గ్రామీణ బ్యాంకులో ఇన్సూరెన్స్ స్కీమ్ అవగాహన సదస్సు

*గార్ల,జూలై11,ప్రభాతవార్త:*



తెలంగాణ గ్రామీణ బ్యాంకు గార్ల బ్రాంచ్ పరిధిలో ఇన్సూరెన్స్ స్కీమ్‌పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గార్ల బ్రాంచ్‌లో ఖాతా కలిగి ఉండి రూ.వెయ్యి ప్రమాధభీమా చేసుకొని 9నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా అతని నామిని తండ్రి బిక్షంకు రూ.20లక్షల చెక్కును వరంగల్ రీజినల్ బ్యాంకు మేనేజర్ చేతుల మీదుగా అందజేశారు. ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఏజీఎం చైతన్యకుమార్, మేనేజర్ యాకుబ్, రాజునాయక్, శోభన్, రంజిత్, మంజుల, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## జీవన ఎరువులతో అధిక లాభాలు

*చిన్నగూడూరు,జూలై22,ప్రభాతవార్త:*



జీవన ఎరువుల వాడకంతో మొక్కకు తొందరగా పోషణ అంది రైతులు తక్కువ పెట్టుబడితో అధిక మొత్తంలో పంటలను పండించవచ్చని మండల అభివృద్ధి అధికారి భాస్కర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పాస్పరస్ సొల్యూబులైజింగ్ బ్యాక్టీరియా వాడడం వలన భూమిలో గడ్డకట్టిన పాస్పరస్‌ను మొక్కకు అందుబాటు అయ్యేట్లు చేస్తుందన్నారు. సాధారణంగా రైతు వాడిన డిఎపి, 20.20, 0.13లలో 50శాతం మాత్రమే మొక్క తీసుకుంటుందని మిగతా 50శాతం భూమిలో మొక్కకు అందుబాటు కాని రూపంలో గడ్డకట్టిపోతుందన్నారు. రైతులు పిఎస్‌బిని ఇసుకలో కలిపి నారు వేసే ముందు పొలంలో చల్లుకోవాలన్నారు. ఇలా చేయడం వలన కరుగని రూపాన ఉన్న 50శాతాన్ని మొక్కకు అందుబాటు అయ్యేట్లు చేస్తుందన్నారు. రైతులు రైతువేధికలో 1కేజికి రూ.20 చెల్లించి తీసుకోవాలని తెలిపారు.

## కస్తూర్బా పాఠశాలలో తనిఖీలు

*చిన్నగూడూరు,జూలై22,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు మండల తహశీల్దారు సంపత్‌కుమార్, మండల అభివృద్ధి అధికారి యాకయ్యలు మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాల మొత్తం కలియతిరిగి వంటగదిని పరిశీలించారు. సీజనల్ వ్యాదుల నేపథ్యంలో శుభ్రత పాటించాలని పలు సూచనలు చేశారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు పోషకాహారం అందించాలి

*నరసింహులపేట... జూలై 22. ప్రభాత వార్త*



ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు అందించే పోషకాహారాలను మెనూ ప్రకారం ప్రతిరోజు అందించాలని ఎంపీడీవో అన్నారు. మంగళవారం మండలంలోని కేజీబీ పాఠశాలను పరిశీలించి పాఠశాలలోని విద్యార్థుల వివరాలు మెనూ పరిసరాలను పరిశీలించారు ప్రిన్సిపాల్ స్వప్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన మండల టిఆర్ఎస్ నాయకులు

*నరసింహుల పేట,జూలై 22,ప్రభాతవార్త*



మండల టిఆర్ఎస్ నాయకులు మంగళవారం టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాద కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బండ బిక్షం రెడ్డి ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి విజయ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కవి ధీరుడు దాశరథి..

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :*

కవి ధీరుడు దాశరథి" – దాశరథి జయంతి ఘనంగా నిర్వహణ కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో మహాకవి దాశరథి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖాధ్యక్షులు డా.మామిడి లింగయ్య మాట్లాడుతూ "పద్యం అయినా, సినిమా పాట అయినా దాశరథి రాసింది ప్రతి మాట ఆణిముత్యమే. ఆయన రాశిలో వాసి ఉంది. తెలంగాణ సాహిత్యంలో ఆయన పాత్ర అపూర్వం. నేటి రచయితలకు ఆయన కవిత్వం ఆదర్శం కావాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, నిజాం నిరంకుశత్వాన్ని ధైర్యంగా ఎదిరించిన ప్రజాకవి దాశరథిని స్మరించుకుంటూ, పాలకమండలి సభ్యుడు డా.చిర్రా రాజు మాట్లాడుతూ –"నేటి సమాజానికి దాశరథి వంటి ధైర్యవంతులైన కవులు అవసరం. పసికవిత్వం కాదు, కసికవిత్వం కాదు – ప్రశ్నించే, పోరాడే సాహిత్యం రావాలి. నిజాంప్రభుత్వాన్ని ఎదిరించిన దాశరథి గుండె ధైర్యం నేటి కవుల్లో కనిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.మంతని శంకర్, డా.కర్రే సదాశివ్, తెలుగుశాఖ పరిశోధకులు, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయం

*తొర్రూరు జూలై 22 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు నాన్న,పెద్దనాన్న ఫౌండేషన్ చైర్మన్, తొర్రూరు మాజీ సర్పంచ్ ధారావత్ రాజేష్ నాయక్ మంగళవారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలకు సుమారు రూ.10 వేల విలువగల సౌండ్ బాక్స్,దుబ్బ తండా (బంజార నగర్) డిఎన్ టిపిఎస్ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు,సిఆర్పి కల్పన స్కూల్ బ్యాగులను ఎంఈఓ బుచ్చయ్య చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా బుచ్చయ్య, రాజేష్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడపడానికి స్వచ్ఛంద సంస్థల కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన,విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు పాటుపడటం ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల హెచ్ఎం లు ఓరుగంటి చైతన్య, సరిత,ఉపాధ్యాయుడు ఇట్టే ప్రేమ్ చందర్ రెడ్డి, సునీత, ప్రవీణ్, శిరీష, సతీష్, అంగన్వాడీ టీచర్ ఫిరోజా, ఆయా సోమీ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ఇలా రాకపోకలు ఎలా ?

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 22*



చిన్నపాటి వర్షానికే బురద మయంగా మారిన పరిస్థితి మండలంలోని పంతులు తండా నుండి మీత్యా తండా వైపు వెళ్ళు ఈ రోడ్డుపై ప్రయాణించేందుకు వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఏ చిన్న పని పడిన గ్రామపంచాయతీ వైపు పరుగులు తీస్తారు అలాంటిది కనీసం ఈ రోడ్డుపై నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదని స్థానిక ప్రజలు అంటున్నారు ఈ రోడ్డుపై నడిచి వెళుతున్న సమయంలో క్రింద పడిపోతున్నామని గత ప్రభుత్వంలో ఆర్ అండ్ బి రోడ్డు శంకుస్థాపనా చేసిన మీత్య తండా వరకే వేసి వదిలేశారని ప్రభుత్వాలు మారిన మా పరిస్థితిలో మార్పు లేదని వాపోయారు సంబంధిత అధికారులు పట్టించుకోని రోడ్డు సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు

## అల్లుకున్న తీగలు పొంచి ఉన్న ప్రమాదం

*ఇనుగుర్తి ప్రభాత వార్త జూలై 22*



అసలే వర్షాకాలం ఆపై పిచ్చి మొక్కలతో అల్లుకున్న కరెంటు తీగలతో ప్రమాదం పొంచి ఉన్న సందర్భం మండలంలోని కోమటిపల్లి గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల వెనకాల విద్యుత్ వైర్లు స్తంభాలతో ప్రమాదం పొంచి ఉంది వైర్లను పిచ్చి మొక్కలు చుట్టేసాయి కరెంట్ తీగలను అల్లుకున్నాయి విద్యుత్ సరఫరాలో అంతరాయంతో పాటు ప్రమాదాలు జరగవచ్చు అని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో సరఫరాపై అప్రమత్తంగా ఉండాల్సిన విద్యుత్ అధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తిన విధంగా వ్యవహరించడం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు




## కమిటీ ఎన్నిక సన్నాహక సమావేశం

*తొర్రూరు జూలై 22 ప్రభాతవార్త*

తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక జమా మసీదులో నూతన కమిటీని ఎన్నుకునేందుకు మంగళవారం స్థానిక జమా మసీదులో ముస్లిం సోదరులు 40మంది సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సంయుక్తంగా మాట్లాడుతూఈనెల 29న మరోసారి సమావేశాన్ని నిర్వహించుకుని అదే రోజు మసీదు కమిటీ నూతన అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి తీర్మానం చేసుకున్నట్లు వారు తెలిపారు. నూతన కమిటీ ఎన్నికకు ప్రస్తుతం ఉన్న మజీదు అధ్యక్షుడు కూడా సహకరించడం అభినందనీయం అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న మసీదు కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీమ్ మాట్లాడుతూ జూలై 29 న నిర్వహించే సమావేశానికి నా పూర్తి మద్దతు ఉంటుందని అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరిస్తానని కావున ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై కమిటీని ఎన్నుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మజీద్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీమ్, మాజీ ప్రెసిడెంట్ షేక్ యాకుబ్ పాషా,మాజీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అమీర్, ముస్లిం పెద్దలు అబ్దుల్ రహమాన్,సాబీర్,గఫార్, సాలార్,సలీం,ఎజాజ్,ఇస్లాం యాకూబ్,గుంశావళి, యాకూబ్ పాషా, గని,అలీమ్, సైదులు,హుస్సేన్, జఫీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం కృషి చేయాలి

*తొర్రూరు జులై 22 ప్రభాత వార్త*

యువత మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎస్సై జి ఉపేందర్ అన్నారు. షీ టీం, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో అవగాహన సదస్సు నిర్వహించారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి ఎస్సై ఉపేందర్, మహిళలు , బాలికల భద్రతపై షీ టీం ఎస్సై సునంద లు అవగాహన కల్పించారు.మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, అంటరానితనంపై పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... మాదక ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. మత్తుపదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100, 1908 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.షీ టీమ్ ఎస్ఐ సునంద మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతకు షీ టీం నిత్యం పనిచేస్తుందన్నారు. బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచితుల నుండి ఫోన్లు వస్తే లిఫ్ట్ చేయవద్దని, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని కోరారు. ఫోటోలను షేర్ చేయవద్దన్నారు. ఏదైనా ఇబ్బంది జరిగితే 8712656935 నెంబర్ కు సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మీ నారాయణ, ఏఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, సిహెచ్. సారయ్య, కానిస్టేబుల్ పరమేశ్వర్, మహిళా కానిస్టేబుల్ లు భార్గవి, హైమ, స్వాతి, షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి, సౌభాగ్య, భరోసా సిబ్బంది జ్యోత్స్న, రేణుక, కళాజాత సభ్యులు రాజు, తిరుపతి, పృధ్విరాజ్, స్థానికులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ ను కలిసిన టిఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

*జులై 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మంగళవారం నాడు తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. అశ్వద్ధామ రెడ్డి ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అశ్వద్ధామ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రభుత్వ పథకాల్లో ఒకటైన మహాలక్ష్మి ్మ పథకం చిత్తశుద్ధితో అమలు చేస్తుంది ఆర్టీసీ కండక్టర్ డ్రైవర్ మెకానిక్ లేనని వారి సమస్యల పట్ల సానుభూతి వ్యవహరించాలని రీజినల్ మేనేజర్ డి విజయ బ్యాంకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలో మేజర్ సంఘం పెద్ద సంఘం మాదేనని, రాష్ట్రంలో వరంగల్ రీజియన్ ముందుందని, రీజియన్ మరింత అభివృద్ధికి తెలంగాణ మజ్దూర్ యూనియన్ కార్మికుల పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను మాట్లాడుతూ వరంగల్ రీజియన్ అభివృద్ధిలో కార్మికులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని అలాగే ఈ రీజియన్ లో జీరో ఆక్సిడెంట్లు కొరకు ప్రతి ఒక్క డ్రైవర్ కృషి చేయాలని అలాగే అత్యధిక లాభాల కోసం కండక్టులు కృషి చేయాలని అన్నారు, వారి సమస్యల పట్ల తన పరిధిలో ఉంటే తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అందరం కలిసి వరంగల్ రీజియన్ ను మరింత ముందుకు తీసుకెళ్లడానికి సహకరించాలని కోరారు. అనంతరం తెలంగాణ మజ్దూర్ యూనియన్ నూతన రీజినల్ కమిటీ



పరిచయ కార్యక్రమం జరిగింది. రీజినల్ అధ్యక్షుడిగా ఎస్ కే వై పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆర్. వి. గోపాల్, కార్యదర్శిగా సి. హెచ్. జితేందర్ రెడ్డి, చైర్మన్ గా చొల్లేటి కిరణ్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా బి.ఆర్. కుమార్ రీజినల్ చీఫ్ అడ్వైజర్ లుగా ఎం.ఎస్.రావు, కే. ఎల్లయ్య ఉపాధ్యక్షులుగా జె. పి. రావు, ఆర్. రజిత, ఎం వెంకన్న, జాయింట్ సెక్రటరీలుగా ఆర్. సాంబయ్య , ఎం.బి.కె రెడ్డి, డి. శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా ఆర్. శ్రావణి, బి. రెడ్యా, ఎస్.బి. పతి, టీ. విద్యాసాగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కే. కవిత, జి. కృష్ణ, జె. రత్నాకర్, ప్రచార కార్యదర్శులుగా జి. వెంకన్న కే.ఎన్. రావు, కోశాధికారిగా పి.పి. రెడ్డి ఎన్నికైనట్లు టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ .అశ్వద్ధామ రెడ్డి తెలియజేశారు.




# వసతి గృహాలు తనిఖీ చేసిన ఎంపీడీఓ

*కొత్తగూడ ఆగస్టు 22 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహాలను మంగళవారం ఎంపీడీవో రోజా రాణి తనిఖీ చేశారు. హాస్టల్ ఆవరణలో గడ్డి , చెత్తాచెదారం, నీటి నిల్వలు ఉన్నట్లయితే దోమలు తయారై విద్యార్థులు అనారోగ్య పాలు అయ్యే అవకాశాలు ఉంటాయ అని, నీరు నిల్వ ఉన్నచోట కిరోసిన్, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, వసతి గృహ నిర్వహణ అధికారి కర్ణాకర్ కు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లో వస్తువులతో పాటు వంటగదిని తనిఖీ చేశారు. వంట మనుషులకు పరిశుభ్రంగా విద్యార్థులకు మీరే తల్లిదండ్రులుగా రుచికరంగా వంట వండి పెట్టాలని సూచించారు. కాళీ ఉన్న ప్రదేశంలో కూరకాయల చెట్లు పెట్టాలని వర్కర్లకు సూచించారు. ఆమె వెంట ఎంపీవో రామకృష్ణ , పంచాయితీ కార్యదర్శి సుమన్ రెడ్డి వున్నారు.

# విద్యార్థులు భవిష్యత్తు మీద దృష్టి పెట్టాలి

## హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్

*జులై 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:మంగళవారం ఎస్ ఆర్ గర్ల్స్ జూనియర్ కాలేజీలో ఇవ్ టీసింగ్ సైబర్ క్రైమ్ ల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆన్లైన్ మోసాల మీద, బ్యాంక్ ఓటీపీలు, ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్స్ ల మీద, వాట్సప్ టెలిగ్రామ్ లలో వచ్చే ఫేక్ ఏపీకె ఫైల్స్ ల మీద అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు ఎల్లప్పుడూ తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని తలుచుకుంటూ తమ చదువు మీద దృష్టి పెట్టి భవిష్యత్తు లో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఏఎస్ఐ లక్ష్మి ్మ, మరియు సిబ్బంది రమ్య, బ్లూ కోల్ట్స్ కుమార్, హరిప్రసాద్, సైబర్ వారియర్ కిరణ్ లు పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాల క్రితం పోగొట్టుకున్న ఫోన్ ని అప్పగించిన హనుమకొండ పోలీసులు

*జూలై 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*




:వరంగల్ పోచం మైదానం లో ఉండే స్వాతి 2023 సంవత్సరంలో తన సెల్ ఫోన్ ని ఆటోలో మర్చిపోయింది. వెంటనే ఆమె పోలీస్ స్టేషన్లో, మరియు సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకుంది. హనుమకొండ పోలీస్ సిబ్బంది అశోక్ ఈరోజు అట్టి ఫోన్ ని గుర్తించి సీఐ మచ్చ శివకుమార్ సమక్షంలో ఆమెకు అప్పగించడం జరిగింది.

# నేడు గూడూరుకు ఎమ్మెల్యే రాక

*గూడూరు, జూలై 22, ప్రభాతవార్త*

మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఈనెల 23న గూడూరు మండలంలో పర్యటించనున్నారు. ఆరోజు మధ్యాహ్నం గూడూరు మండలానికి చేరుకోనున్న ఎమ్మెల్యే తొలుత మహబూబాబాద్ నుండి మట్టెవాడ మీదుగా గూడూరు వరకు నూతనంగా ప్రారంభిస్తున్న ఆర్టీసి బస్సు సేవలను నక్కబండ స్టేజి నుండి ప్రారంభిస్తారని, ఆ తర్వాత గూడూరులో నూతన రేషన్‌కార్డులను లబ్దిదారులకు పంపిణి చేస్తారని, అదేవిధంగా గుండెంగలోని రైతువేదిక భవనం వద్ద నూతనంగా నిర్మించనున్న ఓహెచ్ఎస్ఆర్‌కు భూమిపూజ చేస్తారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రకటించారు.

# పిఎసిఎస్‌ను సందర్శించిన డిఏఓ

*గూడూరు, జూలై 22, ప్రభాతవార్త*



గూడూరులోని పిఎసిఎస్ కార్యాలయాన్ని జిల్లా ఇంచార్జి వ్యవసాయాధికారి అజ్మీర శ్రీనివాస్ మంగళవారం సందర్శించారు. ఈమేరకు పిఎసిఎస్ గోదాంను పరిశీలించి యూరియా నిల్వల గురించి వివరాలు తెలుసుకున్నారు. రోజువారీగా సెంటర్లకు యూరియా దిగుమతి అవుతుందని, మంగళవారం మండలంలోని రెండు పిఎసిఎస్ విక్రయ కేంద్రాలకు 60 టన్నుల యూరియా దిగుమతి అయిందని తెలిపారు. యూరియా గురించి రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. అందరికీ యూరియా అందుతుందున్నారు. మోతాదుకు మించి పంటలకు యూరియా వాడవద్దని, యూరియా బస్తాలను నిల్వ కూడా ఉంచుకోవద్దని రైతులకు సూచించారు. ఆయన వెంట ఎఓ అబ్దుల్ మాలిక్ ఉన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులను అందిస్తాం

## దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ ర్రాష్టాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్సే కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు నిజమైన న్యాయం : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*చౌటుప్పల్, జూలై 22 ప్రభాతవార్త*

కొత్త రేషన్ కార్డుల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న లబ్దిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హులైన ప్రతి పేదోడికి రేషన్ కార్డును అందించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను మంగళవారం ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, జెసి వీరారెడ్డిలతో కలిసి రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్సే.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. ప్రతి అర్హుడికి రేషన్ కార్డును అందించి సన్నబియ్యం ఇచ్చి వారి కడుపు నింపాలన్నదే మా లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డుపై నాణ్యత లేని దొడ్డు బియ్యం ఇచ్చేదని, లబ్దిదారులు తినక దళారుల చేతుల్లోకి వెళ్లేదన్నారు. నేడు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నాటి నుంచి దళారి వ్యవస్థను అరికట్టడం జరిగిందన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం కోసం పాటుపడుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు వివిధ బ్యాంకుల ద్వారా మంజూరు అయిన రూ.10 కోట్ల రుణాలను వారు పంపిణీ చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలను అందించేలా అధికారులు పాటుపడాలన్నారు. ఎమ్మెల్సీ నెలికంటి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డు ఇవ్వకపోవగా ఉన్న కార్డులో సైతం కుటుంబ సభ్యుల పేర్లు ఎక్కించలేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అవసరాలను గుర్తించి రేషన్ కార్డులను మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, ఆర్డిఓ వెల్మ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ వీరాబాయి, మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి, ఆర్ఐలు బాణాల రాంరెడ్డి, సుధాకర్‌రావు, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బాబా షరీఫ్, బొబ్బిళ్ల మురళి, అంతటి బాలరాజు, బొడిగె బాలక్రిష్ణగౌడ్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, మొగుదాల రమేష్‌గౌడ్, కంచరకుంట్ల రాంరెడ్డి, చింతల సాయిలు, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, బొంగు జంగయ్యగౌడ్, బత్తుల విప్లవ్‌కుమార్, పస్తం గంగరాములు, పాశం సంజయ్‌బాబు, తడక కిరణ్, గోశిక రవి, గుండు మల్లయ్యగౌడ్, కొండూరు వెంకన్న, కానుగుల వెంకటయ్య, గుర్రం నర్సింహా, ఊదరి నర్సింహా తదితరులున్నారు.

# డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజెను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*
యువత డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ-ప్రైడ్ పథకం ద్వారా జిల్లాలోని షెడ్యూల్ ట్రైబ్ 24మందికి రూ.82.40లక్షలు, షెడ్యూల్ క్యాస్ట్(ఎస్సి-2)7.28లక్షలు మొత్తంగా 89.67లక్షల నిధుల కేటాయింపు కోసం కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 26మంది ఎస్సి, ఎస్టి లబ్ధిదారులకు సబ్సిడి రాయితీ మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ గేట్ వే ఆఫ్ ఆడాప్ట్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ పథకంలో నూతనంగా ప్రవేశపెట్టడం జరిగిందని అందుకు కావాల్సిన చర్యలు తీసుకోవల్సిందిగా సంబందిత సిబ్బందిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డిట్ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు. డిఆర్‌డివో మధుసూ దనరాజు, అధికారులు శ్రీమన్నారాయణ, దేశిరాం, శ్రీనివాసరావు, జైపాల్‌రెడ్డి, యాదగిరి, రజిత, సాయిరాం, వెంకటరమణ, సుభాష్, సాయిరాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు-హాస్టళ్లలో అధికారుల తనిఖీలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
జనగామ జిల్లాలోని పలు మండలాల్లో అధికారులు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లను మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ప్రతీ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతోపాటు మెనూ ప్రకారం పోషకాలు కలిగిన ఆహారం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ప్రతి మంగళవారం మండల అధికారులు వారి పరిధిలో గల పాఠశాలలను,





హాస్టళ్లను, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని జనగామ కేజీబీవీ, శామీర్‌పేట అంగన్వాడీకేంద్రం, జఫర్‌గఢ్, లింగాలఘణపురం కేజీబీవీ, బచ్చన్నపేట అంగన్వాడీకేంద్రం, తరిగొప్పులలోని అంగన్వాడీకేంద్రం, స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తానేదార్‌పల్లిలోని అంగన్వాడీ కేంద్రంతోపాటు చిల్పూరులోని కేజీబీవీలను ఆయా మండలాలకు సంబంధించిన అధికారులు సందర్శించారు. అలాగే మండల తహసిల్దార్లు, ఎంపీడీవోలు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను, సంక్షేమ హాస్టళ్లను, అంగన్వాడీ కేంద్రాలను, కేజీబీవీలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో బోధన తీరును, శానిటేషన్‌ను, మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం తయారవుతుందా లేదా అని మండల అధికారులు పరిశీలించారు.అలాగే వంటకు వాడుతున్న సామాగ్రిని కూడా చూసి నాణ్యమైన సరుకులు, పరిశుభ్రమైన నీరు, తాజా కూరగాయలను మాత్రమే వంటకు ఉపయోగించాలని సూచించారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతీపాఠశాల వద్ద పక్కాగా శానిటేషన్ ప్రక్రియ జరగాలన్నారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్ర త పాటించే లా ఉపాధ్యాయులు



అవగాహ న కల్పిం చాలని తనిఖీ అధికారు లు సూచించారు.

# జర్నలిజం ముసుగులో నకిలీలు

**అవగాహన లేమి వార్తలతో**

**అబాసుపాలు**

**కొందరి అత్యుత్సాహంతో రోడ్డున**

**పడుతున్న జర్నలిజం**

**ఓ ప్రభుత్వ అధికారి ఫిర్యాదుతో**

**కేసు నమోదు**

**కటకటాల పాలైన నకిలీ విలేకరులు**



*ఐనవోలు,ప్రభాతవార్త*
ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా కొనసాగుతున్న జర్నలిజం కొందరి వ్యక్తులతో రోడ్డున ప డుతుంది.నకిలీ విలేకర్ల అవ గాహన లేమి వార్తలతో కటక టాల పాలౌతున్నారు.ఆన్లైన్ పిడిఎఫ్ పేపర్ పత్రిక ఇద్దరు విలేకరులను ఐనవోలు పోలీ సులు అరెస్ట్ చేశారు.ఇటీవల జన నిర్ణయం పత్రికలో రెవె న్యూలో అవినీతి తిమింగలమని ఓ మండల తాసిల్దార్ పై వరుసగా మూడు ఆర్టికల్స్ రా సి భారీ మొత్తం నగదును డి మాండ్ చేశారు.ఈ సంఘటన ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర సంచలనంగా మారింది.ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరా ల ప్రకారం పతిపాక గ్రామం శాంపేట మండలానికి చెందిన దామెర రవీందర్ ఏద్ది మొగిలి తన అన్న దామెర రాజేందర్ ఏద్ది మొగిలి అను ఇద్దరు గత కొంతకాలం నుండి జన నిర్ణ యం అనే పిడిఎఫ్ పత్రికలో పనిచేస్తూ సులభంగా అక్రమ గా డబ్బులు సంపాదించాలని వారి పత్రికలో వివిధ డిపార్ట్మెం ట్ ఉన్నతాధికారులు,వ్యాపార వేత్తలు,రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులపై ఆధారాలు లేని ఏదో ఒక న్యూస్ వారిపై చెడు గా పేపర్లో న్యూస్ రాసి డబ్బులు డిమాండ్ చేసేవారు.ఇదే క్రమంలో ఐనవోలు తాసిల్దార్ పై మల్లన్న మండలంలో ఘరా నా తాసిల్దార్,మరికొన్ని వార్త లు రాసి తాసిల్దార్ విక్రమ్ కు మార్ ను రెండు లక్షలు డిమాం డ్ చేశారు.అట్టి విషయంలో తేదీ జూలై 20 తారీకు పై విలేక రులు బలవంతంగా వేరే వాళ్ళ ఫోన్ నెంబర్ కి రూ.20,000లు గూగుల్ పే చేయించుకొని జూ లై 21 రోజున అట్టి జన నిర్ణ యం పత్రిక విలేకరు దామెర రవీందర్ తాసిల్దార్ ఆఫీస్ కి వెళ్లి వార్త కథనాలు నిలిపి వేసేందుకు రూ.రెండు లక్షలు ఇవ్వమని డిమాండ్ చేశా రు.తాసిల్దార్ ఎటువంటి అ క్రమలకు పాల్పడలేదని,నాపై ఇటువంటి నిరాధారమైన వార్త కథనాలు రాయడం,డబ్బు లు డిమాండ్ చేయడం అన్యాయ మని ఏ తప్పు చేయనప్పుడు అన్ని డబ్బులు ఎందుకు ఇస్తా నని తాసిల్దార్ వాగ్వాదం చే శారు.నువ్వు ఇవ్వకపోతే మీ అంతు చూస్తానని బెదిరిం చ డంతో భయపడిన తాసిల్దార్ సదరు నిందితునికి రూ.30 వే లు ఇవ్వగా తీసుకుని జేబులో పెట్టుకునే క్రమంలో రంగంలోకి దిగిన పోలీసులు సదరు విలేక రు దామెర రవీందర్ను అదుపు లోకి తీసుకున్నట్లు తెలిపారు.తాసిల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మే రకు నిందితులైన రవీందర్, రాజేందర్ లపై బీఎన్ఎస్ చట్టంలోని 308(2), 351(2), 353(1), 356(3), ఆర్/డబ్ల్యు 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ చేసి కోర్టుకు తరలిం చినట్లు ఎస్సై తెలిపారు.

# ప్రభుత్వ ప్రగతికి ప్రచారం కల్పించాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన మంత్రి పొంగులేటి**



*మహబూబాబాద్ టౌన్,జూలై22,ప్రభాతవార్త:*
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాటి నుండి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వాటిని ప్రచారం చేయడంలో వెనుకబడ్డామని ప్రభుత్వం సాదించిన ప్రగతికి విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు. చేసిన పనులు సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామన్నారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో చేయని పనులను కూడా చేసినట్లు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టారన్నారు. ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్ నుండి జిల్లా పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది రాము పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలి

*గూడూరు, జూలై 22, ప్రభాతవార్త*



గూడూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మండలానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్‌ను వారు మంగళవారం మచ్చర్ల శివారులోని అతని ఇంటి వద్ద కలిసి వినతిపత్రం అందజేసారు. ఏజెన్సీ ప్రాంతాలుగా ఉన్న గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలను పరిగణనలోకి తీసుకొని గూడూరు కేంద్రంగా ఈ కోర్టును ఏర్పాటు చేస్తే కక్షిదారులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ మూడు మండలాలకు సంబంధించి మహబూబాబాద్ కోర్టుల్లో రెండు వేలకు పైగా కేసులు నడుస్తున్నాయని, కొత్తగూడ, గంగారం మండల ప్రజలు కోర్టు పనుల నిమిత్తం మహబూబాబాద్ వెళ్లాలంటే దూర భారాన్ని భరించాల్సి వస్తున్నదని వారు పేర్కొన్నారు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యం దృష్ట్యా కేంద్ర న్యాయశాఖ, రాష్ట్ర హైకోర్టు రిజిష్ట్రీ ద్వారా మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వారు హుసేన్‌నాయక్‌ను అభ్యర్థించారు. మండలానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు చెల్పూరు వెంకన్న, వాంకుడోతు మోతీలాల్, భూక్య వెంకన్న, బానోతు రామన్ననాయక్, అడ్వకేట్ భూక్య సురేష్‌నాయక్‌లు ఉన్నారు.

# ఈనెల 24న కేయుకు

# తెలంగాణ విద్యాకమిషన్ రాక!

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :*
కాకతీయ యూనివర్సిటీని ఈనెల 24న సందర్శించనున్న రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి ముందుగా ప్రకటించిన తేదీ ఈనెల23 (బుధవారం)కు బదులుగా, రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి 24(గురువారం) న కాకతీయ యూనివర్సిటీకి రానున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే సమావేశం ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో జరుగుతుందని ఆయన వెల్లడించారు. ముందస్తుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం విద్యార్థి, విద్యార్థిసంఘాలు, ఉద్యోగ సంఘాలు, పరిక్షల నియంత్రణ అధికారి, విభాగాల అధిపతులు, డీన్లు, యూనివర్సిటీ ప్రిన్సిపాల్‌లు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, ఇతర స్టేక్‌హోల్డర్లు కేటాయించిన సమయానికి హాజరుకావాలని కోరారు.